# ప్రజాశక్తి

శనివారం 31 ఆగస్టు 2024 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా






## సిపిని కలిసిన సినీ నటి కాదంబరి జిత్వాని

**అప్పటి పోలీసు అధికారులపై ఫిర్యాదు**

వార్త మెయిన్‌లో

## నేడు ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**ప్రజాశక్తి - విజయవాడ**

ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ఈనెల 31వ తేదీన ఉదయం ఆరు గంటలకు ప్రారంభించి, ఒక్కరోజులోనే పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని కలెక్టర్ డా. జి.సజన అధికారులను ఆదేశించారు. శుక్రవారం డీఆర్‌డీఏ అధికారులు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం సెలవు కావడంతో ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. టెలీకాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**ప్రజాశక్తి - విజయవాడ**

తుపాను, భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో నగరంలోని కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. కలెక్టరేట్లో 24 గంటలు పనిచేసేలా దీనిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏవైనా సమస్యలు ఎదురైతే 0866-2575833 నెంబరుకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## యుపిఎస్‌సి పరీక్షలకు ఏర్పాట్లు

**ప్రజాశక్తి - విజయవాడ :** సెప్టెంబర్ ఒకటో తేదీన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సి) ద్వారా నిర్వహించే పరీక్షల నిర్వహణపై శుక్రవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో వెన్యూ సూపర్వైజర్లు, లైజన్ కం ఇన్స్పెక్టింగ్ అధికారులతో డిఆర్ఓ వి. శ్రీనివాసరావు సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 1420 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఇందుకు నాలుగు పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు చెప్పారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్డిఏ), నావెల్ అకాడమీ (ఎన్ఏ) పరీక్షలు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 వరకు ఉంటుందన్నారు. కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ (సిడీఎస్) పరీక్షలు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 12 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.

# గుడ్లవల్లేరు కళాశాల వద్ద ఉద్రిక్తత

- విద్యార్థుల నిరసనలతో విచారణకు ఆదేశం
- బాలికల వసతి గృహం బాత్‌రూముల్లో రహస్య కెమెరాల కలకలం

**ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరు కళాశాల వద్ద ఉద్రిక్తత నెలకొంది. విద్యార్థుల నిరసనలతో అట్టుడికింది. బాలికల వసతి గృహం బాత్‌రూముల్లో రహస్య కెమెరాల ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం కావడంతో అధికారులు రంగంలోకి దిగారు. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని ఇంజినీరింగ్ కళాశాల బాలికల వసతి గృహం వాష్‌రూమ్‌లో రహస్య కెమెరాల ఉదంతం తీవ్ర కలకలం సృష్టించింది. గుడివాడ మండలం గుడ్లవల్లేరులోని శేషాద్రిరావు ఇంజనీరింగ్ కళాశాల బాలికల వసతి గృహం వాష్‌రూమ్‌లో హిడెన్ కెమెరాలు అమర్చినట్లు ఆరోపిస్తూ విద్యార్థినులు నిరసనకు దిగారు. ఓ విద్యార్థిని సాయంతో బిటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థి విజయ్ ఈ దారుణానికి ఒడిగట్టినట్లు చెబుతున్నారు. దీనిపై వారం రోజుల క్రితమే కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా సాక్ష్యాలు కావాలంటూ చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థినులు గురువారం అర్ధరాత్రి నుండి శుక్రవారం తెల్లవారుజాముల 3 గంటల వరకూ సెల్‌ఫోన్ టార్చ్ లైట్లు వేస్తూ వసతి గృహం వద్దే నిరసనకు దిగారు. కళాశాల విద్యార్థులకు మద్దతుగా విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. ఈ ఘటనపై ఐదుగురు మహిళా సిబ్బందితో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించారు. తమకు న్యాయం జరిగే వరకూ కళాశాలకు వెళ్లబోమని విద్యార్థులు ముక్తకంఠంతో నినాదాలు చేశారు. కాగా, కళాశాలలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో సెప్టెంబరు 3వ తేదీ వరకు యాజమాన్యం సెలవు ప్రకటించింది.



కళాశాల వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థునుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర, చిత్రంలో కలెక్టర్ డికె.బాలాజీ, ఎస్‌పి గంగాధరరావు

(పూర్తి వివరాలు మెయిన్, లోపలి పేజీల్లో)



గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు



కళాశాల విద్యార్థుల నుండి వివరాలు తెసుకుంటున్న పోలీసులు

# 'ఉచితం' కథనంపై కదిలిన యంత్రాంగం

- కీసర, మోగులూరు ఇన్చార్జుల సస్పెన్షన్‌కు ఆదేశం
- జెసిబిల కాంట్రాక్టు రద్దుకు చర్యలు
- ఇసుక స్టాక్ యార్డుల వద్ద మరింత నిఘాకు కలెక్టర్ సృజన ఆదేశం
- ప్రజాశక్తి వార్తకు స్పందన

**ప్రజాశక్తి - విజయవాడ, కంచికచర్ల :** 'ఉచితం పేరుతో దోపిడీ' శీర్షికతో ప్రజాశక్తి టాబ్లాయిడ్‌లో ప్రచురితమైన కథనానికి జిల్లా స్థాయి అధికారులు స్పందించారు.కీసర, మోగులూరు ఇసుక పాయింట్ల ఇన్చార్జులను సస్పెన్షన్‌కు ఆదేశాలు జారీ చేశారు. జెసిబిల కాంట్రాక్టును రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఇసుక సరఫరాపై అధికారులతో శుక్రవారం సమీక్షించారు. జెసి మీనా కీసర ఇసక పాయింట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే నందిగామ ఆర్‌డిఓ రవీంద్ర రెండు ఇసక స్టాక్ పాయింట్లను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.



ఇసుక స్టాక్ పాయింట్‌ను పరిశీలిస్తున్న ఆర్‌డిఓ

### నిఘా పెంచాలి : కలెక్టర్

ఇసుక స్టాక్ యార్డుల వద్ద నిఘా మరింత పెంచాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. కంచికచర్ల మండలం కీసర స్టాక్ పాయింట్ ఇన్చార్జి అయిన మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ బాలశంకరరావును, మోగులూరు స్టాక్ పాయింట్ ఇన్చారి అయిన పరిటాల గ్రామ సెక్రటరీ మీర్జావలిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే కీసర జెసిబి కాంట్రాక్ట్ రద్దు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఇసుక సరఫరాపై రాష్ట్ర గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ సృజన...జిల్లా అధికారులతో మాట్లాడుతూ కీసర, మొగులూరు, చెవిటికల్లు, అనుమంచిపల్లి, పోలంపల్లి స్టాక్ పాయింట్ల నుండి చేస్తున్న ఇసుక సరఫరాపై రెవెన్యూ, పోలీస్, ఇంటెలిజెన్స్, మైనింగ్ అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. స్టాక్ యార్డ్‌ల వద్ద అక్రమాలు జరుగుతున్నట్లు వస్తున్న వార్తలపై వాస్తవాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారుల నివేదికల ఆధారంగా కీసర, మొగులూరు స్టాక్ పాయింట్ ఇన్చార్జులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. దీంతోపాటు ఆయా స్టాక్

(మిగతా 2లో)



కీసర ఇసుక స్టాక్ పాయింట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న జెసి మీనా

### రూ.4.5 కోట్ల ఇసుక గోల్‌మాల్ ?

**ప్రజాశక్తి - కంచికచర్ల :** ఇసుక పంపిణీ ప్రారంభించే నాటికి కీసర ఇసుక స్టాక్ పాయింట్లో 2.25 లక్షల టన్నులు, మండలంలోని మొగులూరులో 1.39 లక్షల టన్నుల ఇసుకను సిద్ధంగా ఉంచారు. మొగులూరు పాయింట్లో 70.5 వేల టన్నులు పంపిణీ చేశారు. దీని ద్వారా ప్రభుత్వానికి సుమారు రూ.2.03 కోట్ల ఆదాయం లభించినట్లు తెలిసింది. కీసర పాయింట్లో 82.2 వేల టన్నుల ఇసుకను అధికారికంగా పంపిణీ చేశారు. ఇందుకుగాను ప్రభుత్వానికి రూ.2.38 కోట్ల ఆదాయం లభించింది. అయితే కీసరలో పంపిణీ చేసిన ఇసుకపోను 1.42 లక్షల టన్నుల ఇసుక నిల్వ ఉండాలి. కానీ క్షేత్రస్థాయిలో సుమారు 40 వేల టన్నులు మాత్రమే ఉంటుందని తెలిసింది. మిగతా లక్ష టన్నుల ఇసుక ఏమైందని అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. అలాగే మొగులూరు వద్ద 1.39 లక్షల టన్నుల ఇసుకకుగాను 70 వేల టన్నుల ఇసుక విక్రయించగా, ఇంకా 70 వేల టన్నుల ఇసుక నిల్వ ఉండాలి. కానీ అక్కడ కేవలం 40 వేల టన్నులు మాత్రమే నిల్వ ఉంటుందని అధికారులు లెక్కలు వేస్తున్నారు. ఈ రెండు నిల్వ పాయింట్ల వద్ద సుమారు 1.5 లక్షల టన్నుల ఇసుక, అంటే సుమారు రూ.4.5 కోట్ల విలువ చేసే ఇసుక గల్లంతై ఉంటుందని అంచనా వేస్తున్నారు.

### కీసర పాయింట్‌ను పరిశీలించిన జెసి మీనా

కీసర ఇసుక స్టాక్ పాయింట్‌ను శుక్రవారం జాయింట్ కలెక్టర్ నిధి మీనా ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంపిణీ విధానాన్ని, స్టాక్ పాయింట్ వద్ద రిజిస్టర్‌ను పరిశీలించారు. స్టాక్ పాయింట్ల వద్ద బుకింగ్‌కు అవకాశం ఉండకూడదని సిబ్బందిని హెచ్చరించారు.

## వ్యాయామ అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యాయామ అతిథి (గెస్ట్ లెక్చరర్) అధ్యాపక పోస్టును తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. భాగ్యలక్ష్మి తెలిపారు. వ్యాయామ విద్య విభాగంలో అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు తెలిపారు. అభ్యర్థులు మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఎం.పిఇడి)లో 55 శాతం మార్కులతో ఉతీర్ణులై ఉండాలని తెలిపారు. నెట్, స్లేట్, ఎంఫిల్డ్, పిహెచ్‌డికి మొదట ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. దరఖాస్తుతోపాటు అర్హతల సర్టిఫికెట్లను కళాశాల ఆఫీసులో ఈనెల 31వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు అందించాలని కోరారు. అర్హత గల అభ్యర్థులు సెప్టెంబర్ 2వ తేదీ ఉదయం 11 గంటలకు ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు.

## స్మాల్ అండ్ మీడియం పత్రికల సమస్యలు పరిష్కరించాలి

**ఎపి ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ తీర్మానం**

**ప్రజాశక్తి - విజయవాడ :** రాష్ట్ర ప్రభుత్వ సమాచారం, పౌర సంబంధాల శాఖలో ఎంప్యానల్‌మెంట్ కలిగిన దినపత్రికల సమస్యలను పరిష్కరించాలని ఏపీ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ తీర్మానించింది. విజయవాడలోని రెవెన్యూ భవనంలో అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. స్మాల్ అండ్ మీడియం పత్రికల అభివృద్ధికి కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఆయా పత్రికలకు క్రమం తప్పకుండా యాడ్స్ విడుదల ఎంప్యానల్ మెంట్‌లేని పత్రికలకు ఆ సదుపాయం కల్పించాలని, అక్రిడిటేషన్లు పెంచాలని తదితర సమస్యలను పరిష్కరించేందుకు అసోసియేషన్ కృషి చేయాలని తీర్మానించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది. అధ్యక్షునిగా వి. శ్రీరామ్ యాదవ్, ,ప్రధాన కార్యదర్శిగా పి.సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా స్మాల్ అండ్ మీడియం పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలను సమాచార, సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాంసు శుక్లా దృష్టికి తెచ్చి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయన కార్యాలయంలో మంగళవారం అందజేశారు.

## 'ఉచితం' కథనంపై కదిలిన యంత్రాంగం

(మొదటి పేజీ తరువాయి)

పాయింట్ల వద్ద లోడింగ్ చేస్తున్న జెసిబిల కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని ఆదేశించారు. స్టాక్ యార్డుల్లో ఇసుక సరఫరా, నిల్వలకు సంబంధించిన నివేదికలు ఎప్పటికప్పుడు ప్రదర్శించడంతోపాటు ఆన్‌లైన్లో ఉంచాలన్నారు. వెబ్‌సైట్లో రిజిస్టరైన వాహనాలకు మాత్రమే బుకింగ్ చేయాలని, ఇన్‌వాయిస్ లేని వాహనాలను స్టాక్‌పాయింట్ల వద్దకు అనుమతించొద్దని అన్నారు. టోకెన్లు లేకుండా ఇసుక నింపుతున్న వాహనాలను గుర్తిస్తే స్వాధీనం చేసుకుని చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధిక లోడింగ్ చేసినట్లు గుర్తించిన 21 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

## ఇసుకను అక్రమంగా లోడ్ చేస్తే చర్యలు

**నందిగామ ఆర్‌డిఒ హెచ్చరిక**

ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద నిబంధనలకు విరుద్ధంగా లోడ్ చేసే అధికారులపై చర్యలు తప్పవని నందిగామ ఆర్‌డిఒ రవీంద్ర హెచ్చరించారు. 'ఉచితం పేరుతో దోపిడీ' శీర్షికతో ప్రజాశక్తి టాబ్లాయిడ్‌లో ప్రచురితమైన కథనానికి జిల్లా స్థాయి అధికారులు స్పందించారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన దీనిపై ఆరా తీసినట్లు తెలిసింది. అలాగే కంచికచర్ల మండలం మొగులూరు, కీసర ఇసుక స్టాక్ పాయింట్లను శుక్రవారం ఆర్‌డిఒ రవీంద్ర సందర్శించారు. ఈ సందర్భంగా అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. అధికారులు సమన్వయంతో ఇసుకను సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. కూపన్లు లేకుండా స్టాక్ పాయింట్లలోకి వాహనాలు ప్రవేశిస్తే ఆయా శాఖల అధికారులపై చర్యలు తప్పవన్నారు. స్టాక్ పాయింట్లకు వచ్చిపోయే వాహనాలను పోలీసులు, ఎస్‌బి అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఇన్వాయిస్ లేకుండా ఇసుక లోడ్ చేయించుకున్న వాహనాలతోపాటు పరిమితికి మించి లోడ్ చేసిన వాహనాలను అధికారులు తనిఖీ చేసి స్వాధీనం చేసుకోవాలని, కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ జాహ్నవి, సిఐ చవాన్, ఎస్ఐ రాజు, ఎస్ఇబి అధికారులు పాల్గొన్నారు.



## తెలుగు భాషలో మార్పులకు గిడుగు శ్రీకారం

**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు టి.డి.జనార్ధన్**

**విజయవాడ :** వ్యవహారిక భాష కోసం ఉద్యమించి భాషలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన గిడుగు వేంకట రామమూర్తి చరిత్రలో నిలిచిపోతారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, ఎన్టీఆర్ లిటరేచర్ అండ్ వెబ్సైట్ కమిటీ ఛైర్మన్ టి.డి.జనార్ధన్ అన్నారు. స్థానిక ఠాగూర్ గ్రంథాలయంలో నవ్యాంధ్ర రచయితల సంఘం, గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్, శంకరం వేదిక సంస్థల ఆధ్వర్యంలో గిడుగు జయంతి వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు బిక్కి కష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన టి.డి.జనార్ధన్ మాట్లాడుతూ తెలుగు వెలుగుల కవులు, కళాకారుల నిక్షిప్తప్రాంగణం పేరుతో అమరావతిలో కళాభవన్ నిర్మించాలని సిఎం చంద్రబాబును కోరతామన్నారు. నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ మాట్లాడుతూ గిడుగు భాషా సేవకుడే కాదని, పత్రికలు వ్యవహారిక భాషలోకి మారడానికి ముఖ్యకారకుడు గిడుగేనని అన్నారు. ఈకార్యక్రమంలో గిడుగు వారసురాలు, గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ ఛైర్మన్ కాంతికష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిడుగు జీవన సాఫల్య పురస్కారాలు, కళా, సాహిత్యసేవా పురస్కారాలు అందజేశారు.

## క్రీడలకు మరింత ప్రోత్సాహం

**ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ భానుమూర్తి రాజు**

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** ఎవరికైనా క్రీడలలో రాణించటం ద్వారానే మంచి గుర్తింపు లభిస్తుందని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఐపీఈ), స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) రాష్ట్ర కార్యదర్శి జీ భానుమూర్తి రాజు అన్నారు. ఒక క్రీడాకారుడి గెలుపు అతని కుటుంబానికే కాకుండా, గ్రామానికి, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో దోహదపడుతుందన్నారు. హాకీ క్రీడా మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా, రాష్ట్రస్థాయిలలో రాణించే పాఠశాలలకు క్రీడా ప్రతిభా అవార్డుల పేరుతో స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డులను గురువారం ప్రదానం చేశారు. ఎన్‌టీఆర్ జిల్లాలో ఐదు ఉత్తమ పాఠశాలలు, రాష్ట్రంలోనే స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ లో రెండోస్థానం సాధించిన నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అవార్డుల ప్రదానోత్సవం విజయవాడలోని ఎన్‌టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో గురువారం జరిగింది. జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి (డీఎస్ఈఓ) యూవీ సుబ్బారావుతో కలసి ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి, ఐపీఈ భానుమూర్తి రాజు అవార్డులను అందజేశారు. తొలుత అతిథులు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎన్‌టీఆర్ జిల్లాస్థాయిలో ప్రథమ, రాష్ట్రస్థాయిలో రెండోస్థానం సాధించిన నున్న హైస్కూల్ హెచ్ఎం వజ్రాల భూపాల్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు టి విజయ వర్మ, టి శ్రీలతను దుశ్శాలువాలతో సత్కరించి, ప్రశంసాపత్రం, జ్ఞాపికలను అందజేశారు. అలాగే జిల్లాలో రెండోస్థానం సాధించిన పటమట బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, మూడోస్థానం సాధించిన ఎస్‌టీవీఆర్ వీఎంసీ స్కూల్‌నకు, నాలుగో స్థానం సాధించిన ఎస్ కే పీ వీవీ హిందూ హైస్కూల్‌కు, ఐదో స్థానం సాధించిన నిడమానూరు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డెరెక్టర్ కేవీఎన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మాతా శిశు మరణాలపై కలెక్టర్ సమీక్ష

**ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ :** సహేతుక కారణాలు లేని మాతా శిశు మరణాలకు వైద్యాధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ డా. జి.సృజన అన్నారు. విజయవాడ కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఈ ఏడాది జూన్ నెలలో ఆనారోగ్య కారణాలతో సంభవించిన మాతా శిశు మరణాలపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మరణాలకు గల కారణాలపై ప్రతి ఒక్కరు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. జూన్‌లో విజయవాడ రూరల్ మండలం కె తాడేపల్లి చెందిన తుమ్మల సంధ్యరాణి, విజయవాడ అర్బన్ పరిధిలోని శాంతి నగర్ చెందిన యం.వాసంతి, జగ్గయ్యపేటకు మండలం గౌరవరంకి చెందిన బి. శ్రీదేవి, గంపలగూడెం మండలం తోటమూలకు చెందిన జి.పార్వతి కూమార్తె నిషితల మరణాలను ఆమె ప్రస్తావించారు. ఈసమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. యం.సుహాసిని, జిజిహెచ్ వైద్యులు డా.ఆర్. సౌజన్య, డా. సబిత, డా. మదీన అహ్మద్, సిద్ధార్థా మెడికల్ కళాశాల వైద్యురాలు డా. ఎన్ సుమతి, డిస్ట్రిక్ ఇమ్మ్యూన్యెజేషన్ ఆఫీసర్ డా. అమత, డిప్యూటి డియం అండ్ హెచ్‌వో డా.జె హిందుమతి, టిబియంవో డా. పద్మావతి, ఫాగ్సి ప్రతినిధి డా. ప్రభాదేవి, పిహెచ్‌సి వైద్యులు డా. అనిల్ కుమార్, షేక్ ఖాజా ఇనయ తుల్లా, డా. పి.బార్గవి, ఐసిడిఎస్ సిడిపివో జి. మంగమ్మ సూపర్వైజర్లు, ఎన్‌యంలు, పాల్గొన్నారు.

## ప్రకతి సేద్యానికి ఆర్థిక సాయం

**ప్రజాశక్తి - విజయవాడ :** నాన్ పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్ (ఎన్‌పీఎం) దుకాణం ఏర్పాటు ద్వారా కషాయాలు, విత్తనాలు, లింగాకర్షక బుట్టలు వంటివాటిని ప్రకతి వ్యవసాయం చేసే రైతులకు అందించేందుకు జి.కొండూరు మండలం చెవుటూరు గ్రామానికి చెందిన కంభంపాటి రమాదేవికి డీఆర్‌డీఏ ఆర్థిక సహకారం అందించింది. దీనికి సంబంధించిన చెక్కును శుక్రవారం కలెక్టర్ డాక్టర్ జి.సజన.. జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు అందజేశారు.

## ఆర్‌బిఐ క్విజ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 90 ఏళ్ల పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా డిగ్రీ విద్యార్థులకు నిర్వహిస్తున్న క్విజ్ పోటీల గోడ పత్రికను కలెక్టర్ డా.జి.సజన., జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా శుక్రవారం ఆవిష్కరించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ క్విజ్ పోటీలకు ప్రతి కళాశాల నుంచి ఎంతమందైనా టీమ్‌గా రిజిస్టర్ చేసుకోవచ్చు. ఒక బందానికి కనీసం ఇద్దరుండాలని, సెప్టెంబర్ 17వ తేదీలోగా ఆన్‌లైన్‌లో (www.rbi90quiz.in/students/ register) నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ కె.ప్రియాంక, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీటీసీ ఎం.పురేంద్ర పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : కలెక్టర్

**ప్రజాశక్తి - విజయవాడ :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటే బాధ్యత చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన కోరారు. వన మహోత్సవం-2024లో భాగంగా జిల్లాలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని బిషప్ అజరయ్య బాలికల కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ సృజన, సెంట్రల్ ఎంఎల్ఏ బొండా ఉమామహేశ్వరరావు మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణంలో సమతుల్యం లోపించిన కారణంగా అనేక విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నామన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 30 వేలకు పైగా మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు చెప్పారు. తద్వారా అటవీ విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచనున్నట్లు తెలిపారు. జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ ఎవిఎస్ఆర్ కె అప్పన్న మాట్లాడుతూ జిల్లాలో 27 వేల 446 చదరపు కిలోమీటర్ల అటవీ విస్తీర్ణం ఉందని, ఇందులో ప్రస్తుతం 20 శాతం ఉన్న పచ్చదనాన్ని 30 శాతానికి పైగా పెంచాలనే లక్ష్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. అనంతరం విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నొఖ్వాల్, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ డా. ఎ. మహేష్, అటవీ శాఖ అధికారులు ఫారెస్ట్ ఆఫీసర్ కె. శ్రీనివాస రెడ్డి, ఎం. సోమరాజు, ఎన్. భానుప్రకాష్, జి. దుర్గారావు, బి. సాయి శివకుమార్, ఎన్. నరసింహారావు, బిషప్ అజరయ్య కళాశాల కరస్పాండెంట్ టి. రవి కుమార్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



గుడివాడలో...



గన్నవరంలో...

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

## తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఉపాధ్యాయుల నిరసనలో వక్తలు



బందరులో...

**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్:** కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యుపిఎస్)ని వ్యతిరేకిస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మచిలీపట్నంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సాయంత్రం 4.30 గంటల నుండి 6 గంటల వరకు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పని సర్దుబాటు అసంబద్ధంగా ఉన్నదని మండల స్థాయిలో పని సర్దుబాటు పూర్తయిన తర్వాతే డివిజన్ స్థాయిలో పని సర్దుబాటు చేయాలని ఇప్పటివరకు జరిగిన పని సర్దుబాటు ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం మచిలీపట్నం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జె లెనిన్ బాబు, జిల్లా కార్యదర్శి సి. హెచ్.రాజా శ్రీధర్, మచిలీపట్నం నగర్ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె వెంకటేశ్వరరావు, ఓవి నాగేంద్రరావు, గూడూరు, మచిలీపట్నం రూరల్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ వెంకటేశ్వరరావు కె.వి ప్రసాద్‌రావు, ఎ.శ్రీనివాసరావు, ఆర్ వెంకటేశ్వరరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జే ప్రసాద్‌రావు, పాల్గొన్నారు. **గుడివాడ :** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఏకీకృత పెన్షన్ స్కీమును రద్దుచేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని యుటిఎఫ్ కృష్ణాజిల్లా గౌరవాధ్యక్షులు నీలం ప్రభాకర్‌రావు అన్నారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద యుటిఎఫ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి మా వాటాలేని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పోరాటాలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం అంకెల గారడీలతో ఒక కొత్త పెన్షన్ స్కీమును తీసుకురావటం చాలా దారుణమన్నారు. పాత పెన్షన్ పునరుద్ధరించే వరకు యుటిఎఫ్ పోరాటాలు చేస్తూనే ఉంటుందని హెచ్చరించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఏవీ వరలక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రకటించిన జీపీఎస్ స్కీమును యుటిఎఫ్ వ్యతిరేకించిందని అదేవిధంగా ఎన్డీఏలో భాగస్వామి అయినా నేటి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఏకీకృత పెన్షన్స్కీమును వ్యతిరేకించాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎల్ నరేంద్ర మాట్లాడుతూ 30 సంవత్సరాలు ప్రభుత్వంలో ప్రజల కొరకు సేవ చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు అన్ని సౌకర్యాలతో కూడిన పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అలా చేయని పక్షంలో యుటిఎఫ్ ఉద్యోగ ఉపాధ్యాయుల పక్షాన ముందుండి పాత పెన్షన్ పునరుద్ధరించే వరకు అనేక పోరాటాలు చేస్తుందని ఉద్యోగ ఉపాధ్యాయుల పక్షాన నిలబడుతుందని చెప్పారు. అనంతరం తహశీల్దారుకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి, మహిళా సంఘం పట్టణ కార్యదర్శి పి రజిని, సిఐటియు నాయకులు శ్రీనివాస్, అరుణ, లక్ష్మణ్, యుటిఎఫ్ నాయకులు సతీష్, చంద్రశేఖర్, హరి, శ్రీనివాస్, ఆరోగ్యం, అశోక్, రేణుకల రావు, శేషగిరిరావు, అనిల్, రాజారావు, చలసాని శ్రీనివాస్ పాల్గొన్నారు. **గన్నవరం:** పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద యుటిఎఫ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ కష్ణాజిల్లా కోశాధికారి మరీదు వర ప్రసాద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి మా వాటాలేని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. పాత పెన్షన్ పునరుద్ధరించే వరకు యుటిఎఫ్ పోరాటాలు చేస్తూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.ప్రసాదరావు, మండల అధ్యక్షుడు జి.వి.రవిబాబు, నాయకులు తాతా శ్రీనివాస్, డి.శివప్రసాద్, బి.జ్ఞానానందం, పి.బాలశౌరి, చలపతిరావు, ఏ.వి.రంగారావు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మార్వో శివయ్యకు వినతిపత్రం సమర్పించారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**ప్రజాశక్తి-కోడూరు:** కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు శుక్రవారం మతి చెందినట్లు కోడూరు ఎస్సై పి శిరీష తెలిపారు. కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన బత్తుల నల్ల బాబు (37) చెడు వ్యసనాలకు బానిసై కుటుంబ పోషణ చెయ్యలేక బుధవారం కలుపు మందు తాగాడన్నారు. వెంటనే అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం గురువారం విజయవాడ తరలించగా ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు.

## పోక్సో చట్టంపై అవగాహన

**ప్రజాశక్తి-కోడూరు:** పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు మంచి విద్యా బుద్ధులు నేర్పి, సక్రమమైన నడవడికను గూర్చి తెలిపి వారిని సంరక్షించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కోడూరు ఎస్ ఐ పి.శిరీష అన్నారు. శుక్రవారం కోడూరు శివారు స్వతంత్ర పురం జిల్లా పరిషత్ పాఠశాల నందు ఫోక్సో చట్టంపై మండల విద్యాశాఖ అధికారి రామదాసు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోడూరు ఎస్సై బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఫోక్సో కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.







## హైస్కూల్ ఏర్పాటు చేయాలని ధర్నా

**ప్రజాశక్తి-గుడివాడ:** టిడ్కో కాలనీలో 600 మంది పిల్లలు ఉన్నారని హై స్కూల్ వెంటనే ఏర్పాటు చేయాలని టిడ్కో కాలనీ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ముఖ్య అతిథిగా టిడ్కో కాలనీ అభివద్ధి కమిటీ కార్యదర్శి బసవ అరుణ పాల్గొని మాట్లాడుతూ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన స్కూల్ ప్రారంభించపోతే టిడ్కో కాలనీ లబ్దిదారులను సమీకరించి పోరాటం ఉదతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం పార్టీ తరపున డి.వై.ఈ.ఓకి మెమోరాండం కూడా ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడ్కో కాలనీ అభివద్ధి ఉపాధ్యక్షుడు ఆర్.శివారాంప్రసాద్, నాగాంజానేయులు, హైమవతి, లీల, లక్ష్మీ, రంగారావు పాల్గొన్నారు.



## అదుపుతప్పి ఆటో బోల్తా

**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్:** మచిలీపట్నం మండలం కొన రహదారిలో ఆటో అదుపు తప్పి కాలువలోకి దూసుకెళ్లింది. మచిలీపట్నం శివగంగ ప్రాంతంలో స్వాతీ స్కూల్ నుండి ఇరవై మందికి పైగా చిన్నారులతో కొన గ్రామం వెళుతున్న ఆటో ఎదురుగా వస్తున్న మరో వాహనం కు దారి ఇచ్చే క్రమంలో అదుపు తప్పింది. ఆటో పక్కకి ఒరిగి ఆగిపోవడం తో పెద్ద ప్రమాదం తప్పింది. ఆటో లో ఇరవై కి మందికి పైగా చిన్నారులు వుండగా, ఎవరికి గాయాలు కాలేదు. ప్రమాదాన్ని గమనించిన కష్ణా విశ్వవిద్యాలయం సిబ్బంది ఆటో లో ఇరుక్కుపోయిన పిల్లలను బయటకు తీసుకొచ్చారు. కొన రహదారి పెద్ద పెద్ద గుంతలతో ప్రమాదకరంగా మారిన పాలకులకు పట్టడం లేదని దిగువ గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో కష్ణా విశ్వవిద్యాలయం వుండగా అందులో పదిహేను వందల మంది విద్యార్థులు రెండు వందల మంది సిబ్బంది పనిచేస్తున్నారు. దిగువున పోలాటితిప్ప, పాతేరు, పల్లి తుమ్మకపాలెం, కొన గ్రామాలు ఉన్నాయి. అయినా రోడ్డు విస్తరణ పై ప్రజాప్రతినిధులు దష్టి సారించకపోవడం శోచనీయం. ఈ మార్గంలో భారత్ సాల్ట్ పరిశ్రమ లారీలు, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ విస్తరణ కోసం కొండ రాళ్లు, బండ రాళ్ల లారీలు, చేపల చెరువులు కోసం తీసుకొచ్చే ఫీడ్ లారీలతో రోడ్డు అధ్వానంగా తయారైంది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. గత పాలకుల నిర్లక్ష్యంతో గంటల మయంగా మారిన రోడ్డు కు ప్రస్తుత పాలకులైన మోక్షం కలిగించాలని పలు గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

## ట్రెజరీ అధికారుల వైఖరిపై ఎన్ఎంయుఏ నిరసన

**ప్రజాశక్తి-ఉయ్యూరు:** ఏపీఎస్ఆర్టీసీ సంస్థ ఉద్యోగుల పట్ల సబ్ ట్రెజరీ అధికారుల నిర్లక్ష్య, ఉదాసీన వైఖరికి ని రసనగా నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేర ఉయ్యూరులో శుక్రవారం ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి డిపోగేటు ఎదుట నిరసన తెలిపారు .యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి పెరవలి మురళీకష్ణ ఈసందర్భంగా మాట్లాడుతూ డ్రైవర్లు, కండక్టర్లకు ఈనెల జీతంలో నైట్‌అవుట్ అలవెన్స్, ఇతర అలవెన్సు ప్రభుత్వ జీవో ప్రకారం ఈనెల జీతంలో కలపకుండా నిలిపివేయడం ట్రెజరీశాఖ ఉన్న త అధికారుల ఉదాసీన వైఖరికి నిదర్శనమన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలన్నింటినీ ట్రెజరీ శాఖ అధికారులు సకాలంలో ఎటువంటి ఇబ్బందులు కల్పించకుండా పారదర్శకంగా చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఆవుల సాంబశివరావు, రమేశ్, షఫీ, పిచ్చయ్య, పాండవులు, ప్రసన్న, ఎల్ఎస్రావు, రజనీకాంత్, కోటి, శ్రీని వాస్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.





## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**ప్రజాశక్తి-ఉయ్యూరు:** ప్రభుత్వ వైద్యశాలలో జ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధులతో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని సీపీఎం ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి.రాజేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం నాయకులతో కలిసి ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలను ఆయన సందర్శించి జ్వరాలు, సీజనల్ వ్యాధులతో బాధపడుతూ వైద్యశాలలో చికిత్స పొందుచున్న వారిని పరామర్శించి అందుతున్న వైద్యసేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులను కలసి వైద్యపరీక్షలకు అవసరమైన కిట్లు ఇతర సామాగ్రి అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలకు చికిత్స కోసం వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నే సుబ్బారావు, పడాల లక్ష్మణరావు, టి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

# లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు కార్మిక సంఘాల ధర్నా

**ప్రజాశక్తి - విజయవాడ :** రాష్ట్రంలో జరుగుతున్న పారిశ్రామిక ప్రమాదాలను అరికట్టాలని, అచ్యుతాపురం ఎసెన్షియా ఫార్మా,సినర్జిస్, జగ్గయ్యపేట అల్ట్రా టెక్ సిమెంట్స్ యాజమాన్యాలపై హత్య కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో విజయవాడ సీతారాంపురంలోని కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి, ఎఐఎఫ్‌టియు (న్యూ) రాష్ట్ర నాయకులు జె.కిషోర్ బాబు, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకష్ణ మాట్లాడుతూ యాజమాన్యాల తీవ్ర నిర్లక్ష్యం వల్ల పారిశ్రామిక ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయనీ, అనేకమంది కార్మికులు ఈ ప్రమాదాలలో పిట్టల్లా రాలిపోతున్నా కనీస భద్రతా చర్యలు పాటించడంలేదని మండిపడ్డారు. ఇటీవల జగ్గయ్యపేట అల్ట్రాటెక్ సిమెంటు ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో ఐదుగురు కార్మికులు మరణించిన ఘటన మరువక ముందే అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో జరిగిన భారీ ప్రమాదంలో 17 మంది చనిపోయి, 34 మంది తీవ్ర గాయాల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేసారు. ఆ



ధర్నా చేస్తున్న కార్మికులు, సిఐటియు నాయకులు

మరుసటి రోజు అదే ప్రాంతంలో సినర్జిస్ అనే ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు చనిపోయారని గుర్తుచేశారు. ఇలాంటి ప్రమాదాలకు ప్రభుత్వ లోపభూయిష్ట విధానాలే కారణంమని విమర్శించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని లేబర్ కమిషన్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి.హెచ్. శ్రీనివాస్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రవిచంద్ర, ఆయా సంఘాల నేతలు వెంకట సుబ్బయ్య, రవీంద్ర, కె.దుర్గారావు, ఎం.మహేష్, ఈ.వి.నారాయణ, ఎం.సోమేశ్వరరావు, వి.బి.రాజు, వై.సుబ్బారావు, ఎం.ఆంజనేయులు, ఎం.సాంబశివరావు, ముని శంకర్ పాల్గొన్నారు.

## 175 సచివాలయం పరిధిలో ఫ్రైడే, డ్రైడే

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు 175 సచివాలయం పరిధిలో ఫ్రైడే, డ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బోయి సత్యబాబు ముఖ్య అతిథిగా పాల్గొని దోమల ఉధృతితో నగరంలో మలేరియా డెంగ్యూ, బోదకాలు లాంటి ప్రమాదకర వ్యాధులు సోకకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఖాళీ స్థలాలు, ఖాళీ డబ్బాల్లో, పూల కుండీలు, వివిధ పాత పాత్రల్లో నీరు నిలువ లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

## న్యూ జనరేషన్ యూనిటీ సేవలకు అభినందనలు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ చేపడుతున్న సేవా కార్య క్రమాలు అద్భుతమని ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరం అన్నారు. న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆత్మీయ చేయూత కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరం, అతిథులుగా అన్నసంతర్పణ సేవా సమితి అధ్యక్షుడు గుండు దిలీప్, జనసేన నాయకురాలు, హైకోర్టు అడ్వకేట్ రజిని, 1098 చైల్డ్ లైన్ అరవ రమేష్, అడ్వకేట్ రాధిక, అడ్వకేట్ జీవీ లక్ష్మీ విచ్చేసి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, విద్యార్థులకు పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సమరం మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ, పేద పిల్లలకు ఫీజులు కట్టడం, వైద్య సదుపాయం కల్పించటం వంటి సేవలు చేస్తూ ముందుకు సాగుతున్న న్యూ జనరేషన్ సంస్థ అధ్యక్షుడు సాయి వినయ్ కుమార్‌కు అభినందనలు తెలిపారు.



పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న సమరం, తదితరులు

## గణపవరంలో కంటి వైద్య పరీక్షలు

**ప్రజాశక్తి - మైలవరం :** గణపవరం ఎంపియుపి స్కూల్‌లో నేషనల్ ప్రోగ్రాం ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్‌నెస్ (ఎన్‌పిసిబి) కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గణపవరం గ్రామంలో ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. అవసరమైన వారికి కళ్ళజోళ్లను అందజేశారు. అంధత్వ నివారణలో భాగంగా ఉపాధ్యాయులకు విద్యార్థులకు నేత్రదానంపై అవగాహన కల్పించి వివిధ కారణాలతో చూపు కోల్పోయిన వారికి నేత్రదానంతో దృష్టిని ప్రసాదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆప్తమాలజీ విభాగం, ఎంఎల్‌హెచ్‌పి ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## కులంపేరుతో దూషించిన నిందితులను శిక్షించాలని ఆందోళన

**ప్రజాశక్తి - తిరువూరు :** తమపై దాడిచేసి కులం పేరుతో దూషించిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని పెద్దవరం దళితులు తిరువూరు బోసుబొమ్మ సెంటర్‌లో మెయిన్ రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. అగ్రవర్ణాలకు చెందిన కొంతమంది తమను కులం పేరుతో తిట్టి, దాడికి పాల్పడి 50 రోజులవుతున్నా నేటివరకు పోలీసులు అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తున్నారని బాధితుడు పల్లెకంటి యువరాజ్ అలియాస్ డేవిడ్ ఆరోపించారు. కుల దూషణ కేసు నమోదుచేసి కూడా అరెస్టు చేయకపోవటం వెనుక పలు అనుమానాలు ఉన్నాయని చెప్పారు. ఎవర్ని అరెస్టు చేయవద్దని ఎమ్మెల్యే చెప్పినట్లు ఎస్ఐ చెప్పారని, దీన్నిబట్టి నిందితులను కాపాడేందుకు ఎంఎల్ఎ ప్రయత్నిస్తున్నారని యువరాజ్ ఆరోపించారు. చేపల చెరువు సొసైటీలో దళితులను కూడా సభ్యులుగా చేర్చుకోమని అడిగినందుకు అగ్రవర్ణాలు తమపై దాడిచేసి, కులం పేరుతో దూషించి అవమాన పర్చారని ఎమ్మెల్యేకు చెప్పుకునేందుకు తాము ప్రయత్నించినా ఆయన అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని, ఈ విషయాన్ని టిడిపి గ్రీవెన్స్ సెల్‌లో కూడా ఫిర్యాదు చేశానని చెప్పారు. ఈ ఆందోళనతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందింది. కేసు నమోదయ్యిందని, దర్యాప్తు చేస్తున్నామని, త్వరలోనే అరెస్టు చేస్తామని సిఐ గిరిబాబు, ఎస్ఐ సత్యనారాయణ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



## 'శ్రీవిద్యాంజలి'లో తెలుగుభాషా దినోత్సవం

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** తెలుగు భాషా దినోత్సవం వేడుకలు వన్‌టౌన్ వించిపేటలో గల శ్రీవిద్యాంజలి హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగు భాషా పితామహులు గిడుగు రామమూర్తి పంతులు జన్మదినోత్సవం పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ముఖ్య అతిథిగా కె.బి.ఎన్. కళాశాల ఆంధ్రోపన్యాసకులు జె.వి.చలపతిరావు పాల్గొని పిల్లలను ఉద్దేశించి తెలుగు భాష ప్రాముఖ్యత గురించి వివరించారు. తెలుగు భాష అమ్మ భాష అని, తెలుగు నేర్చుకుంటే అన్ని భాషలు సులభంగా నేర్చుకోవచ్చని సూచించారు. చలపతిరావును విద్యాంజలి ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. నాగమణి, ప్రసన్నకుమారి, ఉషారాణిలని ఘనంగా సత్కరించారు.



తెలుగు ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు

ప్రధానోపాధ్యాయురాలు కె.జ్యోత్స్న నిర్వహించి తెలుగు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుధీర్ కుమార్, ఓబా డివిజన్ ప్రెసిడెంట్ బాబూరావు, షాలిని, ఖమర్ జహాన్, పాల్గొన్నారు.

## కండక్టర్లు, డ్రైవర్ల ధర్నా

**జగ్గయ్యపేట :** పట్టణంలోని ఆర్టీసీ డిపో గేటు వద్ద నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో బస్ కండక్టర్లు, డ్రైవర్లు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కండక్టర్, డ్రైవర్లకు నైట్ అవుట్ అలవెన్సులు ఇవ్వాలని, జీవో నెంబర్ 114లో పొందుపరిచిన అలవెన్స్ అన్ని ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న ఎన్‌క్యాష్‌మెంట్ ఇంక్రిమెం ట్ల ఎరియర్స్ ఇవ్వాలని, సర్వీసులో ఉండి చనిపోయిన ఉద్యోగులకు అంత్యక్రియల నిమిత్తం రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బస్ డిపో అధ్యక్షులు వడ్డమూడి రాంబాబు, కార్యని ర్వాహక అధ్యక్షుడు పి.రామకృష్ణ, కార్యదర్శి గంటా భాస్కరరావు, పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో న్యాయమైన సమస్యలను పరిష్కరించుకునేలా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో వద్ద సంస్థ కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు.డిపో అధ్యక్షులు బీవీ ఆంజనేయులు, డిపో వైస్ ప్రెసిడెంట్ బీఎన్ రావు, తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేట



ఇబ్రహీంపట్నం

## ఎంఎస్‌హెచ్‌ఎఆర్‌తో విజయ ఇనిస్టిట్యూట్ ఒప్పందం

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** ఎంఎస్‌హెచ్‌ఎఆర్ కంపెనీతో నిడమానూరులోని విజయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమన్ ఒప్పందం చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.జి. చెంచమ్మ బుధవారం ఓ ప్రకటన తెలిపారు. విఐటిడబ్ల్యు కళాశాలతో ఒప్పందం చేసుకున్న పత్రాలను కంపెనీ ప్రతినిధులు ప్రిన్సిపాల్‌కు అందజేశారు. ఎంఎస్‌హెచ్‌ఎఆర్ కంపెనీ తరపున ఎఐఎంఎల్ విభాగాధిపతి డా. కె. మురళి హాజరై ఈ పత్రాలను బెంథమ్స్ సైన్స్ సిరీస్‌లో ప్రచురిస్తామని, వెబ్ ఆఫ్ సైన్స్ అండ్ స్కోపస్‌లో ఇండెక్స్ చేయబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.టి. రాజసంతోష్ కుమార్‌తో పాటు విఐటిడబ్ల్యు వైస్ ప్రిన్సిపల్ డా.వి. రాధవలక్ష్మి, డీన్ కె. ప్రసూన, విభాగాధిపతులు డా.కె. మురళి(ఎఐఎంఎల్), డా.పి.సుబ్బయ్య(సిఎస్ఇ), డా.టి.విష్ణుప్రియ(ఇసిఇ), వై.విజయ(ఐటి), డా.జి.మధుశ్రీ(ఎంబిఎ) తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర వైద్య శిబిరం

**ప్రజాశక్తి - భవానీపురం :** డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఉచిత నేత్ర వైద్య శిబిరం శుక్రవారం ఏర్పాటు చేశారు. విద్యాధరపురం ప్రాంతంలోని ఎన్ కన్వెన్షన్ సెంటర్లో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సితార సెంటర్ వద్ద డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా బాడిత శంకర్ మాట్లాడుతూ ప్రజలకు చేతనైనంత సేవ చేయాలనే లక్ష్యంతో పవన్ కళ్యాణ్ రాజకీయ రంగంలోకి వచ్చారని చెప్పారు. జనసేన విజయవాడ ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్



నేత్ర పరీక్షలను పర్యవేక్షిస్తున్న శంకర్, శివప్రసాద్

మాట్లాడుతూ సుపరిపాలనే ధ్యేయంగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పరిపాలన చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మర్రి శివకృష్ణ, సిరిపురం జోషి కిరణ్, మంగం రాంబాబు, పిడుగు రమణ పాల్గొన్నారు.

## 4న మల్లమాంబ విగ్రహావిష్కరణ

**పెనుగంచిప్రోలు :** విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సెప్టెంబర్ 4న కవయిత్రి మల్లమాంబ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని జిల్లా శాలివాహన సంఘం నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్రం మైసూర్ ఎంపి యదువీర్ కృష్ణదత్త చామరాజ వడియారు హాజరవుతారని, ఈ కార్యక్రమంలో స్థానిక శాలి వాహన సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షుడు బొమ్మిన శ్రీనివాసరావు విజయవాడ శాలివాన సంఘం అధ్యక్షులు భద్రవరపు దుర్గాప్రసాద్ సెక్రెటరీ దేవగుప్తపు సత్యనారాయణమూర్తి సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు బాడిస చిన్న మీరయ్య సము ద్రాల లక్ష్మణరావు సంగేపు ఆంజనే యులు సముద్రాల కొండలు బాడిస పకీరయ్య సము ద్రాల వీర రాఘవులు వరికల్లు గోపాల రావు సముద్రాల కృష్ణ సభ్యులు పాల్గొన్నారు.

## శనగపాడు సప్తె ఛానల్‌కు మోక్షం

**ప్రజాశక్తి - నందిగామ :** శనగపాడు సప్తె ఛానల్‌కు మోక్షం కలిగింది. ఈ ఏడాది ఎన్నికల కారణంగా కాల్వ పనులు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వం హయాంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్న ఈ కాల్వ ఆయుకట్టు రైతాంగం ఈ ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కాల్వ పరిస్థితి ఎలా ఉంటుందో అన్న ఆలోచన పడ్డారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఈ కాల్వకు నిర్వహణ అధ్యక్షుడిగా పని చేసిన చలమల కృష్ణ చొరవతో ఈ ఏడాది కాల్వకు పూర్తిస్థాయిలో మరమ్మతులు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు ఈ ఆయుకట్టు రైతులకు నీటి ఇబ్బందులు లేకుండా చేసినప్పటికీ కాల్వలో తూటికాడ, నీటిపారుదలకు ఇంగ్లీష్ గడ్డి, చెట్టు కొమ్మలు అవరోధాలుగా మారాయి. ఈ నేపధ్యంలో జెసిబితో సుమారు 11 కిలో మీటర్ల కాల్వలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తున్నారు.

## గుడ్లవల్లేరు ఘటనలో నిందితులను శిక్షించాలి

**ప్రజాశక్తి - వన్‌టౌన్**

గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినుల వసతి గృహంలో రహస్యంగా కెమెరాలు పెట్టిన ఘటనలో నిందితుల్ని కఠినంగా శిక్షించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన కళాశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య విజయవాడ నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కళాశాల వసతి గృహంలో రహస్యంగా హిడెన్ కెమెరాలతో అసభ్యకరంగా వ్యవహరించిన ఘటన అత్యంత దుర్మార్గమన్నారు. నిందితులపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. లక్షలాది రూపాయలు ఫీజులు దండుకుంటున్న యాజమాన్యం వసతి గృహాల్లో సరైన పర్యవేక్షణ చేయడం లేదన్నారు. ముందస్తు సమాచారం వున్నా కూడా యాజమాన్యం స్పందించలేదన్నారు. యాజమాన్యంపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విచారణకి ఆదేశించిన నేపథ్యంలో నిజానిజాల్ని వెలుగులోకి తీసుకురావాలని కోరారు. విద్యార్థినుల జీవితాలతో చెలగాటమాడుతున్న నిందితుల్ని కఠినంగా శిక్షించాలని, కళాశాల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

## 'వనం-మనం' కార్యక్రమంలో వక్తలు


బందరులో మొక్కను నాటుతున్న మంత్రి రవీంద్ర


గుడివాడలో...


పెదపారుపూడిలో ప్రతిజ్ఞ

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాలని, భావితరాలను కాపాడాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర అన్నారు. జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక హైనీ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మొక్కలు నాటి, మొక్కలు పంపిణీ చేశారు. ఆకుపచ్చని ఆశయాలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తోడ్పడతానని సభికులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మానవాళికి ప్రాణవాయువు అందించే మొక్కల పరిరక్షణ బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆధునిక ప్రపంచంలో చెట్లు నరకడం, అడవులు తగ్గిపోవడం కారణంగా తుఫాన్లు, వరదలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎంతో నష్టం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో 26 శాతంగా ఉన్న పచ్చదనం 50 శాతంకు పెంచాలని ముఖ్యమంత్రి సంకల్పం అన్నారు. కృష్ణాజిల్లాలో 9.8 శాతం అడవుల విస్తీర్ణం ఉందన్నారు. దీనిని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ప్రభుత్వ ఖాళీ స్థలాలు ఇతర ఖాళీ స్థలాల్లో విరివిగా మొక్కలు నాటాలని ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద పచ్చదనం పెంపునకు సహకారం అందిస్తున్నదని అన్నారు. అదేవిధంగా అర్బన్ ఫారెస్ట్రీ అభివృద్ధికి పట్టణాల్లో పార్కులు, ఖాళీ ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటి గ్రీన్ టాప్ పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కేరళలో వరదలు సంభవించాయని, అడవులు తగ్గిపోవడం కారణాలుగా విశ్లేషించారని తెలిపారు. సముద్ర తీరం వెంబడి మడ అడవులు భూమి కోత అరికడతాయని, కావున వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. చెట్ల గొప్పతనం తెలుసుకొని ప్రతి ఒక్కరు తమ ఇళ్లల్లో మొక్కలు నాటాలని ఈ విషయం విద్యార్థులకు అవగాహన కల్పించాలని, భావితరాలను కాపాడాలని సూచించారు. 20 ఏళ్ళ క్రితమే ఎంతో దూరదష్టితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పచ్చదనం- పరిశుభ్రం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన విషయం మంత్రి గుర్తు చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా నియోజకవర్గంలో 40 వేల మొక్కలు నాటాలని బండి రామకష్ణ కషి చేస్తున్నారని అన్నారు. తొలుత జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బందరు ఆర్డీఓ ఎం. వాణి, నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, స్థానిక నాయకులు బండి రామకష్ణ, గొర్రిపాటి గోపీచంద్, బాబా ప్రసాద్, కుంచె దుర్గాప్రసాద్, లంకె నారాయణ ప్రసాద్, గోపు సత్యనారాయణ, ఇలియాస్ పాషా, ఎంఈఓ దుర్గాప్రసాద్, తాసిల్దార్ శ్రీనివాస్, హైని స్కూల్ యాజమాన్య ప్రతినిధులు జాషువా ప్రసన్నకుమార్, ఎల్. మోజస్, వైటి గ్లోరీ తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం:** గన్నవరం సెయింట్ జాన్స్ పాఠశాలలో ఎన్‌సిసి విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎన్ వో సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్ సిసి విద్యార్థులు ఉపాధ్యాయులు, పాఠశాల ఉద్యోగులు చేత పాఠశాల అవరణలో మొక్కలను నాటారు... పర్యవరణం పరిరక్షించబడాలంటే తప్పనిసరిగా తమ బాధ్యతగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. **చల్లపల్లి:** పచ్చదనాన్ని పెంచడం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి పిలుపునిచ్చారు. వన మహోత్సవం సందర్భంగా చల్లపల్లి గురుకుల కళాశాలలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎంపీడీఓ చిన రాట్నాలు, కార్యదర్శి పీవీ.మాధవేంద్రరావు. జనసేన నేతలు బొందలపాటి వీరబాబు, అడపా రవి, గోళ్ళ ప్రసాద్ తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. **గుడివాడ :** నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్ ఆధ్వర్యంలో వనం మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం స్థానిక బైపాస్‌రోడ్డులోని మదరస ఉర్దూ పాఠశాలలో వక్షో రక్షతి రక్షిత, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు పుట్టి హరికుమార్, టిడిపి నాయకులు సయ్యద్ జబీన్ ఉర్దూ పాఠశాల హెచ్‌ఎం చాంద్ రజా, నయుం, ఆతీఫ్, హరిబాబు, మోబిన్, నాగమణి తదితరులు పాల్గొన్నారు. **పెదపారుపూడి:** మండలంలోని భూషణగూళ్ల గ్రామంలో పంచాయతీ కార్యాలయం ఆవరణలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటిన మాజీ ఎంపీటీసీ గుల్లపల్లి బాపయ్య చౌదరి, మాజీ సర్పంచ్ కొల్లి రాధాకష్ణ ఐ టి డి పి పామర్రు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సంపంగి శ్రీకాంత్ పాల్గొన్నారు. **ఉయ్యూరు:** పచ్చని చెట్టు ప్రగతికి సోపాన మార్గమని గుర్తెరిగి ప్రతి ఒక్కరు వనసంరక్షణ చేపట్టి మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని ఉయ్యూరు ఆర్డీవో డి.రాజు అన్నారు. వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ కలసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వి చక్షణారహితంగా చెట్లు నరికివేడయం వల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతింటుందన్నారు. ఉయ్యూరు నగరపంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవర ణలో చైర్మన్ వి.సత్యనారాయణ, కమిషనర్ వెకంటేశ్వరరావు, డీవైఈవో పద్మారాణితో క లసి మొక్కలు నాటారు. విద్యార్థులు మొక్కలునాటి సంరక్షించడం అలవరుచుకోవాలన్నారు. హెచ్‌ఎం కె.జ్యోత్స్నదేవి, పీడీ రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


గన్నవరంలో...


ఉయ్యూరులో...


చల్లపల్లిలో...

# బిబిగూడెం-గొల్లనపల్లి రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాశక్తి-గన్నవరం:** ప్రజలను ఐదేళ్లుగా ఇబ్బందులకు గురి చేస్తున్న బీబీ గూడెం-గొల్లనపల్లి రోడ్డుకు మోక్షం లభించిందని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శుక్రవారం రోడ్డు పనులను బిబిగూడెంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిబి గూడెం నుండి గొల్లనపల్లి మీదుగా నూజివీడు రోడ్డు పనులు ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గతంలో రూ.29 కోట్లు మంజూరు అయ్యాయని, బిబి గూడెం ఫ్లై ఓవర్ నుండి తోటపల్లి వరకు 9.4 కి.మీ మేర ఆర్అండ్‌బి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కొంత మేర పనులు చేసినప్పటికీ కాంట్రాక్టర్ యలమంచిలి వెంకటరత్నంకు వైసిపి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నమ్మకంతో కాంట్రాక్టర్ రోడ్డు నిర్మానానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీబీ గూడెం కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు బోయపాటి మురళీకృష్ణ, సర్పంచ్ దొప్పలపూడి జయలక్ష్మి, గ్రామ పెద్దలు బోయపాటి నల్లబాబు పాల్గొన్నారు.





## లంక గ్రామాల్లో అప్రమత్తం


**ప్రజాశక్తి-తోట్లవల్లూరు:** కృష్ణానది పాయకు వరద ఉధృతంగా ప్రవహించడం వలన నదీ పరివాహక ప్రాంత ప్రజలు, లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ కుసుమకుమారి తెలిపారు. రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులను అప్రమత్తం చేసి నిరంతరం లంక గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నదీపాయిలో వరద ఉధతంగా ప్రవహించటం వలన రాకపోకలు అవసరం ఉన్నంత మేరకే చేసుకోవాలని, జాగ్రత్తలు పాటించకుండా నదిని దాటే ప్రయత్నం చేయవద్దని ఆమె ప్రజలకు సూచించారు. కృష్ణానది పాయకు వరదరావడం వలన పాముల లంక గ్రామ ప్రజలు, విద్యార్థులు నాటు పడవలను ఆశ్రయించి ప్రయాణం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. నాట పడవల్లో ప్రయాణించే వారికి లైఫ్ జాకెట్ లను ఉన్నతాధికారులతో మాట్లాడే ఏర్పాటు చేస్తామని తాసిల్దార్ కుసుమకుమారి తెలిపారు.



## రేపు మెగా వైద్యశిబిరం

**ప్రజాశక్తి-గుడివాడ:** లయన్స్ క్లబ్ ఆఫ్ తాడిగడప, కాజాస్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటో తేదీ పామర్రు మండలం పసుమర్రులో జరిగే మెగా మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు యడ్లవల్లి శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న వివాన్ ఆసుపత్రిలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ తాడిగడప అధ్యక్షులు కె.వి.ఎస్ చౌదరి, కాజా చక్రధర్‌బాబు, కొల్లి అనిల్‌లతో కలసి వైద్యులు శ్రీహర్ష మాట్లాడుతూ ఆదివారం పసుమర్రులోని కొడాలి ప్రభాకర్‌రావు ఫంక్షన్ హాల్‌లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈ క్యాంపులో బిపి, షుగర్, ఊపిరితిత్తులు పరీక్షలను ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మెడికల్ క్యాంపును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డిఆర్‌బి ప్రసాద్‌కు సత్కారం



**ప్రజాశక్తి-గుడివాడ :** తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మచిలీపట్నంలో పలువురు సాహితీ వేత్తలను జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ సత్కరించడం అభినందనీయమని, అందులో గుడివాడ తెలుగు భాషా వికాస సమితి సమన్వయ కర్త, భారతీ సమితి అధ్యక్షులు డిఆర్‌బి ప్రసాద్‌ను సత్కరించడం పట్ల పలువురు సాహితీవేత్తలు శుక్రవారం ఒక ప్రకటనలో అభినందలు తెలిపారు.

## వైద్యానికి ఆర్థిక సాయం

**ప్రజాశక్తి-చల్లపల్లి:** మండల పరిధిలోని కురిటిగడ్డ ఐవియం కార్యాలయంలో స్థానిక పడమర వీధికి చెందిన డయాలసిస్ పేషెంట్ పఠాన్ బాబుల వైద్యుల ఖర్చు నిమిత్తం ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ అధినేత వేములపల్లి సురేష్‌బాబు శుక్రవారం 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.


చల్లపల్లికి చెందిన డయాలసిస్ పేషెంటుకు ఐవీఎం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ వేములపల్లి సురేష్ ఆర్థిక సహాయం అందించారు.

## విద్యార్థులకు పుస్తకాలు అందజేత

**ప్రజాశక్తి - మైలవరం :** స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విద్యార్థుల వితరణతో మైలవరంలోని స్థానిక భవిత సెంటర్లోని మానసిక వికలాంగ విద్యార్థులకు శుక్రవారం పలక, బలపం, పెన్నులు, పుస్తకాలు, ప్రభుత్వ ఆస్పత్రిలో జ్వరాలతో బాధపడుతున్న పేషెంట్లకు దుప్పట్లు, బ్రెడ్, ఫ్రూట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి సేవా హరి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలు చేయటం అభినందనీయమన్నారు.



## సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

**పెనుగంచిప్రోలు :** స్థానిక తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఆలయంలో తిరుపతమ్మ అమ్మవారి ప్రధాన ఆలయానికి ఎదురుగా వున్న నిత్య కళ్యాణ మండపంలో అమ్మవారిని, స్వామిని, లక్ష్మీ దేవిని ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో వుంచి పూజలు చేపట్టారు. ఆలయ వేద పండితులు కిరణ్ శర్మ, దిలీప్ కుమార్ శర్మ, లక్ష్మణ్ శర్మ, పురోహితులు అంజనేయ శర్మ, అర్చకులు గోపి ఉన్నారు. తిరుపతమ్మ వజ్ర కిరీటం ధరణిలో దర్శనమిచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ లీలా కుమార్, ఈఈ వైకుంఠ రావు, ఆలయ అధికారులు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

## పెసర, మినుము పంటలకు నష్టం

**ప్రజాశక్తి - కంచికచర్ల :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో శుక్రవారం రాత్రి కంచికచర్ల మండలంలో భారీ వర్షం కురిసింది. ఉదయం నుండి నానుడి జల్లులు కురవగా, రాత్రి ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. దీంతో కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో పొలాలలో కోతకు వచ్చిన పెసర, మినుము పంట చేతికి రాదని రైతులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికే సగం విస్తీర్ణంలో పంట కోశారు. మరో నాలుగైదు రోజుల్లో పంట పూర్తిగా చేతికొచ్చేది. మిషన్లతో పెసర, మినుము కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. భారీ వర్షానికి జుజ్జూరు రోడ్డ పై మోకాళ్ల లోతు నీరు ప్రవహించటంతో గుంతలు కనపడక వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. స్థానిక అంబేద్కర్ కాలనీ, అరుంధతి కాలనీలో ఇళ్లల్లోకి నీరు చేరి కాలనీవాసులు ఇబ్బందులు పడ్డారు. వసంత కాలనీలో రోడ్ల పై నీరు ప్రవహించింది.

## ఒక రోజు ముందే పెన్షన్ పంపిణీ

**జగ్గయ్యపేట :** సెప్టెంబర్ - 2024 నెలకు సంబంధించి 1వ తారీకు ఇవ్వవలసిన పెన్షన్ ఒక రోజు ముందుగా ఆగస్టు 31న ఉదయం 6 గంటల నుండే ప్రభుత్వం పంపిణీ చేస్తుందని మండల అభివృద్ధి అధికారి ఎం.రమేష్ తెలిపారు. 31న పొందలేని వారు 2న పెన్షన్ తీసుకోవచ్చని తెలిపారు.

## పట్టణంలో పోలీసుల కవాతు

**జగ్గయ్యపేట :** పట్టణంలోని శుక్రవారం పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, గణేష్ విగ్రహాలు తరలిస్తున్న వారు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా జాగ్రతలు తీసుకోవాలని సూచించారు.

## 2న చెరువుల వేలం

**ప్రజాశక్తి - వత్సవాయి :** మండలంలోని మంగోల్లు గ్రామంలో, ఎర్ర చెరువు, ఊర చెరువులను వేలంపాట నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ అన్నేపాక ప్రణీత ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత పాఠశాలలో గ్రామ సచివాలయం వద్ద ఉదయం 10 గంటలకే హాజరై లక్ష రూపాయలు జమానత్ కట్టి సంవత్సరం కాలానికి చేపల వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం సంబంధిత గ్రామ సచివాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# పలుచోట్ల వనమహోత్సవం

**వనమహోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాలల్లో, పలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో, మొక్కలు నాటారు. విద్యార్థులు, నాయకులు, అధికారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొక్కలు నాటడం ద్వారా కలిగే ప్రయోజనాలు, మొక్కల ఆవశ్యకతపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు.**

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలోని 50, 51వ డివిజన్‌లలో వనమహోత్సవం భాగంగా మరుపిళ్ళ చిట్టి ఎలిమెంటరీ స్కూల్, కస్తూరి సీతారామయ్య ఎలిమెంటరీ స్కూల్ ఆవరణలో కార్పొరేటర్ బోయి సత్యబాబు శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో పర్యావరణాన్ని పెంపొందించే విధంగా ఈ వర్షాకాలంలో ఇంటింటికి మొక్కలు పంపిణీలో భాగంగా ప్రతి వీధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని గత కౌన్సిల్ సమావేశంలో సిపిఎంగా చేసిన ప్రతిపాదన ఆమోదించిన ఆచరణలో అధికారులు అమలు చేయడం లేదన్నారు. మున్సిపల్ కమిషనర్ కౌన్సిల్ తీర్మానాల్ని అమలు చేసేలా 50వ డివిజన్‌లో ప్రతి వీధిలో అశోక వంటి మొక్కలను ట్రీ గార్డ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు అలింబి, విజయ్ కుమారి, శానిటేషన్ ఎస్ఐ రవిశంకర్, అడ్మిన్ యూసఫ్, శివరామకష్ణ, సచివాలయాల సెక్రటరీలు, ఆశ, మలేరియా, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు. **చందర్లపాడు :** మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో శుక్రవారం ఉదయం వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో ముప్పాళ్ల గ్రామపంచాయతీ పరిధిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల వద్ద, కెనాల్ వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె.వీరమ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి యం. సాయిరామ్, ఉప సర్పంచ్ నల్లాని రవి బాబు, ఎపిఒ జి.వేంకటేశ్వరరావు, ఇంచార్జ్ ఇఒపిఆర్‌డి వీరహనుమాన్ గౌడ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు సుశీల దేవి, వైస్ ఎంపిపి చాట్ల రాబర్ట్, మండల ప్రత్యేక అధికారి బాలాజీ కుమార్, రెడ్డిగూడెం ఎంపిటిసి సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, సర్పంచి మల్లాదిరాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మశీల, ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావు ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. **మైలవరం :** మైలవరం ఆరో వార్డులోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.గోపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం వనం మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి విద్యార్థులచే వనమహోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మస్తాన్‌రావు, శ్రీలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు :** ప్రతి ఒక్కరూ మొక్కల్ని నాటి, పర్యావరణాన్ని రక్షించాలని ఎంపిపి గాంధీ, ఎంపిడిఒ ఎం.సాయి హర్ష అన్నారు. మండలంలోని వెంకటాపురంలో శుక్రవారం పెనుగంచిప్రోలులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వనం మనంలో భాగంగా మొక్కలను నాటారు. రావి, వేప, నాగమల్లి, తదితర మొక్కలు నాటి మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యాంబాబు, చుంచు రమేష్ బాబు, కర్ల నాగేశ్వరరావు, నూతలపాటి కృష్ణ, ప్రధానోపాధ్యాయులు జలజ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** గౌరవరం, చిల్లకల్లు జిల్లా పరిషత్ పాఠశాలలు, చిల్లకల్లు గ్రామంలో గల ఐసిడిఎస్ కార్యాలయంలో శుక్రవారం మొక్కలు నాటారు. మండల పరిషత్ ప్రత్యేక అధికారి జి.మహేశ్వరరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.రమేష్ బాబు, డిప్యూటీ తహశీల్దార్ ఎన్.నాగరాజు, ఏం.ఆర్.ఐ.ఎస్.ఎ.పి.ఎం. రామకృష్ణ, మండల సమాఖ్య అధ్యక్షురాలు జి.రాజ్యలక్ష్మీ, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. రాంకో సిమెంట్స్ జయంతిపురం డ్రైమిక్స్ ప్లాంట్‌లో సుమారు 500 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీ వాత్సవ, పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వన మహోత్సవం 2024లో భాగంగా శుక్రవారం పట్టణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, పట్టణంలోని 150 అడుగుల జాతీయ జెండా చుట్టూ మొక్కలు నాటే కార్యక్రమంలో చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. **విసన్నపేట :** మండలం తాతకుంట్ల గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గ్రామ సర్పంచ్ ప్రొద్దుటూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. **నందిగామ :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నందిగామ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు ఆకుల హనుమంతరావు (రంగా) పేర్కొన్నారు. నందిగామ మండలం అడవిరావులపాడు గ్రామంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు ఆకుల హనుమంతరావు (రంగా) మొక్కలు నాటారు. **తిరువూరు :** పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఎంతో దోహదపడతా యని, ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని అర్ డి ఓ కె.మాధవి అన్నారు. తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని శ్రీపొట్టి శ్రీరాములు పార్క్ లో వనం మనం- ప్రకృతి కార్యక్రమంలో భాగంగా అర్ డిఓ శుక్రవారం మొక్కలు నాటారు. **విస్సన్నపేట :** విస్సన్నపేటలోని 2వ సచివాలయం మరియు ఎంపీడీవో కార్యాలయంలో మొక్కలు నాటారు. **విజయవాడ రూరల్ :** మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుంటూ మనమందరం ఆరోగ్యంగా జీవిద్దామని విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామ సర్పంచ్ సర్నాల గంగరత్నం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, స్థానిక పెద్దలు సర్నాల బాలాజి, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** మండలంలో జూపూడిలో ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్ మొక్కలు నాటారు. ఆయన వెంట కూటమి నాయకులు ఉన్నారు.




వన్‌టౌన్ 50వ డివిజన్‌లో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ బోయి సత్యబాబు



ఇబ్రహీంపట్నం మండలంలో జూపూడిలో మొక్కలు నాటుతున్న ఎంఎల్ఎ వసంత



విజయవాడలో...

# ఒపిఎస్‌ను పోరాడి సాధించుకుంటాం

**ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు ప్రవేశపెట్టిన యుపిఎస్ రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు పలుచోట్ల ఉపాధ్యాయులు యుటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు.**

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెడుతూ మంత్రివర్గం ఆమోదం తెలపడాన్ని వ్యతిరేకిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా కమిటి ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాత పెన్షన్ పాలకుల దయాదాక్షిణ్యాల మీద వచ్చింది కాదన్నారు. పెన్షన్ హక్కుని, భిక్షకాదని సుప్రీంకోర్టే చెప్పిందన్నారు. అందువల్ల యుపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి.మనోహర్ కుమార్ మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.కె.శ్రీనివాస రావు, ఎ.సుందరయ్య మాట్లాడుతూ కొత్త పథకం ద్వారా పాతికేళ్ళ సర్వీస్ పూర్తి చేసిన ఉద్యోగులకు వారికి బేసిక్‌లో 50 శాతం పెన్షన్ గ్యారంటీ ఇస్తామని చెప్పారని, కానీ ఉద్యోగుల దగ్గర నుంచి 10 శాతం కాంట్రిబ్యూషన్ చెల్లించుకునే విధానానికి స్వస్తి పలుకుతామని మాత్రం చెప్పలేదని విమర్శించారు. అనంతరం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. యుటిఎఫ్ జిల్లా, నగర నాయకులు పి.నాగేశ్వరరావు, ఏ ఆనంత్ కుమార్, కె.మల్లికార్జున రెడ్డి, సి హెచ్.వెంకటరమణ, ఎం.లింగా రెడ్డి, జగన్ మోహన్ రావు, పి.రామారావు, ఎన్ఆర్.హెచ్.దేవ్, బి.రమేష్, యు.నాగ రాజు, లక్ష్మీ నారాయణ, ఎం.జోగిరాజు పాల్గొన్నారు. **కంచికచర్ల :** యుటిఎఫ్ కంచికచర్ల, వీరులపాడు మండల శాఖల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఉద్యోగులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కంచికచర్ల తహశీల్దార్ జాహ్నవికి వినతి పత్రం అందజేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి.హరి ప్రసాద్ జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ శ్రీనివాసరావు యుటిఎఫ్ కంచికచర్ల ప్రధాన కార్యదర్శి కె.నాగేశ్వరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **మైలవరం :** తాలూకా కేంద్రంలో నిరసన ప్రదర్శన చేశారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎం.తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి వి.వసంతరావు, సహాధ్యక్షురాలు ఎం.శ్రీలక్ష్మి కోశాధికారి జి.రామకృష్ణ, కార్యదర్శులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** తాలూకా కేంద్రంలో రెడ్డిగూడెం, విస్సన్నపేట యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి బిసిహెచ్ వి.సూర్యనారాయణ, రెడ్డిగూడెం మండల ప్రధాన కార్యదర్శి పి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య మాట్లాడుతూ పోరాటాల ద్వారా సాధించుకున్న పెన్షన్ ఉద్యోగుల హక్కని, బిక్ష కాదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సైతం ఖాతరు చేయకుండా సిపిఎస్ విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని, 20 సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయులు చేసిన పోరాటం ఫలితంగా కొన్ని రాష్ట్రాల్లో పాత పెన్షన్ అమలు చేస్తూ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చాయన్నారు. జిల్లా కార్యదర్శి సుధానంద్ మాట్లాడుతూ కార్పొరేట్లకు, షేర్ మార్కెట్లకు మాత్రమే లాభాన్ని చేకూర్చే యుపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పల్లవి, ముక్తేశ్వరరావు, వత్సవాయి మండల శాఖ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, పెనుగంచిప్రోలు యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** పాత తాలూకా కార్యాలయంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగినది. యూటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి బిహెచ్‌సి. సూర్యనారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణారెడ్డి విస్సన్నపేట యుటిఎఫ్ అధ్యక్షురాలు కె.చైతన్య పాల్గొన్నారు. **తిరువూరు :** తహశీల్దార్ కార్యాలయం ముందు యుటి ఎఫ్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నిరసన తెలి పారు. యూటిఎఫ్ జిల్లా గౌరవాధ్య క్షులు మచ్చా శ్రీనివాస్, మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. **నందిగామ :** తహశీల్దారు కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బొద్దుకోలు రమణయ్య మాట్లాడుతూ ఉద్యోగుల సొమ్ములతో బహుళజాతి కంపెనీలలో పెట్టుబడులు పెట్టి కార్పొరేటర్లకు లాభం చేకూర్చుతున్న ప్రభుత్వం ఏకీకత పెన్షన్ విధానాన్ని విడనాడాలని కోరారు. నందిగామ మండల అధ్యక్ష-ప్రధాన కార్యదర్శులు బెనర్జీ, నరసింహారావు, చందర్లపాడు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.సత్యనారాయణ, బి.శ్రీనివాస నాయక్, పాల్గొన్నారు.

**యుటిఎఫ్ ధర్నాలో నేతలు**



తిరువూరులో...



విస్సన్నపేటలో...

# ఆందోళన వద్దు... ధైర్యంగా ఉండండి

- గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు మంత్రి, ఎస్‌పి భరోసా
- వసతి గృహంలో ప్రత్యేకాధికారి తనిఖీలు



ఇంజినీరింగ్ కళాశాలను పరిశీలిస్తున్న మంత్రి కొల్లు, కలెక్టర్ బాలాజీ, ఎస్‌పి గంగాధరరావు

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు:** గుడ్లవల్లేరు శేషాద్రి ఇంజనీరింగ్ కళాశాలలోని బాలికల వసతి గృహంలో విచారణ ప్రత్యేక అధికారి సిఐ రమణమ్మ, ఎస్సై పూర్ణ మాధురి నేతృత్వంలో పోలీసు బృందం పది మంది విద్యార్థినులతో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో కలిసి స్నానపు గదుల్లో తనిఖీ నిర్వహించారు. తనిఖీ అనంతరం వారు రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులను కలిశారు. ఈ సందర్భంగా బాలికల వసతి గృహం వద్ద విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పూర్తి రక్షణ కల్పిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర విద్యార్థినులకు చెప్పారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని మంత్రి విద్యార్థినులకు భరోసా కల్పించారు. బాలికల వసతి గృహంలో ప్రతి ఫ్లోర్ కు మహిళా కానిస్టేబుల్లను ఇన్చార్జులుగా నియమిస్తున్నట్లు జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధర్రావు విద్యార్థులకు తెలిపారు. విచారణ స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరుగుతుందని ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యార్థినులకు చెప్పారు.

**పారదర్శకంగా విచారణ : ఎస్‌పి**

జిల్లా ఎస్‌పి ఆర్.గంగాధరావు మాట్లాడుతూ గుడ్లవల్లేరు శేషాద్రి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన సంఘటనపై ఒక ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఇందులో అందరూ మహిళా పోలీసు అధికారులే ఉన్నారన్నారు. గుడివాడ క్రైమ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఈ.రమణమ్మను ప్రత్యేక అధికారిగా నియమించామన్నారు. ఆమెతో పాటు సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఐటీ కోర్ ఎస్సై మాధురి, కమ్యూనికేషన్ పోలీస్ సిబ్బంది నలుగురుతో కలిపి ప్రత్యేక బందం ఏర్పాటు చేశామన్నారు. ఈ విచారణ శాస్త్రీయబద్ధంగా, పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఈ కేసులో ప్రస్తుతానికి ఎవరైతే బాధ్యులుగా విద్యార్థిని, విద్యార్థి పేరు చెబుతున్నారు వారి సెల్ ఫోను, లాప్టాప్ లను స్వాధీనం చేసుకున్నామని దాంట్లో ప్రతి చిత్రాన్ని, డాక్యుమెంట్ను శాస్త్రీయబద్ధంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. దాంట్లో ఏ చిన్న మెటీరియల్ గాని ఏ వీడియో గాని ఉన్న యెడల దాన్ని గమనించి బాధ్యులైన వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అవి ఎంత తీవ్రంగా చర్యలు ఉంటాయంటే అలాంటి పనులు ఇకమీదట ఎవరు చేయడానికి సాహసించకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఈ విచారణ ఎన్ఎల్‌జెడి (నాన్ లీనియర్ జంక్షన్ డిటెక్టర్) పరికరం ద్వారా క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. ఇక్కడున్న పరిస్థితుల దష్ట్యా పోలీసు యంత్రాంగానికి కొంత వెసులుబాటు కల్పిస్తే అన్ని విధాల పరిశీలించి వాస్తవాలు వెలికి తీస్తామన్నారు. దీంతో పాటుగా కళాశాల మొత్తాన్ని ఏమైనా రహస్య కెమెరాలు ఉన్నాయేమో తనిఖీ చేస్తామన్నారు. రహస్య కెమెరాలపై ఏ విద్యార్థికైనా ఎలాంటి సమాచారం ఉన్నా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.





ఎస్ఎఫ్ఐ నాయకుల నిరసన

**మంత్రి ఎదుట వాపోయిన విద్యార్థినులు**

కళాశాల యాజమాన్యంపై తమకు నమ్మకం లేదని, గత మూడు రోజులుగా ఈ సంఘటన తెలిసినప్పటికీ యాజమాన్యం నొక్కి పెడుతూ ఉందని, ఈ సంఘటన విషయమై ఎవరు ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు ఉంటాయని కళాశాల యాజమాన్యం బెదిరించిందని పలువురు విద్యార్థినులు మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తెచ్చారు. తమకు ఎట్టి పరిస్థితుల్లోనైనా న్యాయం జరగాలని అంతవరకు కళాశాలకు వెళ్లని విద్యార్థులందరూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈ సంఘటనలో వాస్తవాలు వెలికితీసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి విద్యార్థినులకు హామీనిచ్చారు. సిఎం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నారని, బాధ్యులైన వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. కళాశాల విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి సంరక్షణ కల్పిస్తామని అందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందన్నారు. ఈ సంఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వసతి గృహం వార్డెన్, కళాశాల యాజమాన్యంపై క్రమశిక్షణా చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఆడబిడ్డలపై ఆకృత్యాలకు పాల్పడే ఎవరినైనా సరే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, మరలా ఇటువంటి సంఘటనలు జరగకుండా భయపడే విధంగా చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి విద్యార్థినులకు హామీనిచ్చారు.

**కళాశాల వద్ద వైసిపి ఆందోళన**

గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ వద్ద వైసిపి నాయకులు ఆందోళనకు దిగారు. మచిలీపట్నం వైసీపీ నేత పేర్ని కిట్టు ఆధ్వర్యంలో మహిళా నేతలు, కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. కాలేజీ లోపలికి వెళ్లడానికి ప్రయత్నించగా వారిని పోలీసులు అడ్డుకోవడంతో వారు గేటు వద్ద ఆందోళనకు దిగారు.

## మహిళలను ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించం : ఎంపి

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** ఆడపిల్లలను ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించేది లేదని మచిలీపట్నం ఎంపీ బాలశౌరి స్పష్టం చేశారు. గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థినులు చేస్తున్న నిరసన కార్యక్రమంపై ఎంపీ బాలశౌరి స్పందించారు. ఆడబిడ్డలపై అకత్యాలకు పాల్పడే ఎవరినైనా సరే ఎట్టి పరిస్థితుల్లోనూ శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని ఎంపీ బాలశౌరి తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా, చట్టపరంగా తగిన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ సంఘటనలో వాస్తవాలు వెలికితీసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ విషయాన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తున్నారని ఎంపీ అన్నారు. కళాశాల విద్యార్థినుల పూర్తి సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని ధైర్యంగా ఉండాలని ఎంపీ భరోసా కల్పించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ప్రజాశక్తి - తాడికొండ:** అమరావతి, విఐటి విశ్వవిద్యాలయం ఫీడర్ మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తాడికొండ విద్యుత్ అధికారి ఎస్ వి రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని మోతడక, నిడుముక్కల, లచ్చన్నగుడిపూడి రావెల, పాములపాడు, బేజాత్పురం ,మోతడక గ్రామాలలో అంత రాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## రేపు చేనేత విద్యార్థులకు దరఖాస్తులు

**ప్రజాశక్తి-మంగళగిరి:** చేనేత కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఆదివారం మంగళగిరి మాస్టర్ వీవర్స్ భవనంలో ఉపకార వేతనాల నిమిత్తం ధరఖాస్తులు ఇవ్వబడతాయని మార్కండేయ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ పి రాజశేఖర్ శుక్రవారం తెలిపారు. ఇంటర్ నుండి పీజీ వరకు చదివే విద్యార్థులు అర్హులని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.



## ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణికి తెలుగు భాషా పురస్కారం

**ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఘనంగా సన్మానం**

**ప్రజాశక్తి - ఏఎన్‌యు:** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆర్ట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చల్లపల్లి స్వరూపరాణి రాష్ట్ర స్థాయి తెలుగుభాషా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం యూనివర్సిటీలో అధ్యాపకులు, విద్యార్థులు, నాన్ టీచింగ్ సిబ్బంది ఘనంగాసత్కరించారు. 2024 సంవత్సరానికి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషా పురస్కారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతులమీదుగా ఆమె అందుకున్నారు. తెలుగు భాషలో ఎన్నో విలువైన రచనలు చేసినందుకుగాను ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఆచార్య స్వరూప రాణిని సత్కరించిన వారిలో యు జి సి కోఆర్డినేటర్ ఆచార్య వై అశోక్ కుమార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య పి బ్రహ్మాజీరావు, ఆచార్య పిపిఎస్ పాల్ కుమార్, ఫిజిక్స్ విభాగాధిపతి ఆచార్య సిహెచ్ లింగరాజు, అతిథి అధ్యాపకులు డాక్టర్ కే శశిధర్, డాక్టర్ కే మధుబాబు, డాక్టర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణకు విట్ ఛాన్సలర్ శుభాకాంక్షలు

**ప్రజాశక్తి - తుళ్లూరు:** మున్సిపల్ శాఖా మంత్రిగా పదవీ భాద్యతలు స్వీకరించిన పొంగూరు నారాయణను విట్ యూనివర్సిటీ ఫౌండర్ ఛాన్సలర్ డాక్టర్ జి. విశ్వనాథన్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శంకర్ విశ్వనాథన్ శుక్రవారం సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్రంలో నాణ్యమైన ఉన్నత విద్యను అందించేందుకు విఐటి తరఫున పూర్తి సహాయ సహకారం అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్‌వి కోటారెడ్డి, వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి పాల్గొన్నారు.

## బీసీల వృత్తుల్ని ఆధునీకరించాలి : కేశన

**ప్రజాశక్తి-మంగళగిరి:** రజక, నాయి బ్రాహ్మణ, కుమ్మరి, కమ్మరి, నేత, గీత వంటి సామాజిక సేవా వృత్తులు నిర్వహించే బలహీన వర్గాలకు చెందిన బీసీల కులవృత్తుల్ని ఆధునికరించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు శుక్రవారం ఒక ప్రకటనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రాచీన మరియు మధ్యయుగాలలో వెనుకబడిన తరగతులకు చెందిన బీసీ కులాలు ఉత్పత్తి కులాలుగా, ఆనాటి సామాజిక మనుగడకు, కొనసాగింపునకు, సామాజిక, ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డాయన్నారు. ఆధునిక పెట్టుబడిదారీ యుగంలో దేశంలోని అన్ని ప్రాంతాలలో బీసీల వృత్తులకు పెత్తందారీ కార్పోరేట్ వర్గాలు పోటీకి వచ్చాయన్నారు. ఆధునిక సాంకేతికతతో రూపొందించిన ఉత్పత్తి పరికరాలనిచ్చి వారి వృత్తుల్ని కాపాడాలన్నారు. 90 శాతం సబ్సిడీలతో ఉత్పత్తి పరికరాల కొనుగోలుకు ఉత్పత్తుల అమ్మకానికి ప్రభుత్వాలు సహకరించి బీసీ కులవృత్తుల్ని కాపాడి, బీసీ సమాజ సాధికారితకు కృషి చేయాలని శంకర రావు ప్రభుత్వాన్ని కోరారు.

## వర్షాలతో రాజధానిలో ఇసుక సరఫరా నిలిపివేత

**ప్రజాశక్తి - తుళ్లూరు**

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలానికి చెందిన లింగాయపాలెం, తాళ్లాయపాలెం ఇసుక స్టాక్ పాయింట్ల నుంచి ఇసుక సరఫరా ప్రక్రియను అధికారులు నిలిపివేశారు. వర్షాల కారణంగా ఇసుక సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఇంచార్జి ఆర్డీవో గంగరాజు తెలి పారు. శుక్రవారం ఆర్డీవో తుళ్లూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద మాట్లాడారు. వర్షాలు కురుస్తుండడం, కృష్ణా నదికి నీటి ప్రవాహం పెరగడం, నదిలో ఇసుక స్టాక్ పాయింట్ వద్దకు వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండడంతో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇసుక సరఫరాను నిలిపివేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా శు క్రవారం నుంచి ఇసుక స్లాట్ బుకింగ్ ప్రక్రియను ఆపి వేశామని చెప్పారు. ఇప్పటికే ఇసుక స్లాట్ బుకింగ్ చేసుకున్నవారికి ఎప్పటినుంచి ఇసుక సరఫరా చేసేది ఒకరోజు ముందుగా తెలియ జేయడం జరుగుతుందన్నారు. ఇసుక స్టాక్ పాయింట్ వద్ద ఉన్న తమ వాహనాలను వెంటనే వెనక్కి తీసుకు వెళ్లాలని వాహనదారులకు సూచించారు.



తహశీల్దార్ సుజాతతో మాట్లాడుతున్న ఆర్డీవో గంగరాజు

**ఇసుక స్లాట్ బుకింగ్‌లో తేడాలు?**

లింగాయపాలెం,తాళ్లాయపాలెం ఇసుక స్టాక్ పాయింట్ల నుంచి ఇసుకను పొందేందుకు ఏర్పాటు చేసిన ఇసుక స్లాట్ బుకింగ్ లో నిర్దేశించిన దానికన్నా ఎక్కువగా ఇసుక కూపన్లు ఎందుకిచ్చారని..? ఆర్డీవో గంగరాజు తహశీల్దార్ సుజాతను ప్రశ్నించారు.శుక్రవారం సాయంత్రం లోగా తనకు పూర్తి వివరాలు అందజేయాలని ఆదేశించారు.

## ఫియోనా రిఫైన్డ్ ఆయిల్‌ను ఆవిష్కరించిన సినీ నటి లావణ్య త్రిపాఠి

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (బంగే ఇండియా), ఫియోనా రిఫైన్డ్ సన్ వర్ ఆయిల్ బ్రాండ్, ఫీయోనాను సినీ నటీ లావణ్యా త్రిఫాఠి శుక్రవారం విజయవాడలో ప్రారంభించారు. గుణదలలోని హోటల్ హయత్ ప్యాలెస్‌లో జరిగిన కార్యక్రమంలో నూతన ఉత్పత్తులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ బిజినెస్ హెడ్ వినయ్ శ్రీవాస్తవ మాట్లాడుతూ రిఫైన్డ్ స్కివర్ అయిల్లో పాష్టికాహారానికి కీలకమైన విటమిన్ ఎడిఇలు ఉన్నాయన్నారు. బంగే ఇండియా, కొత్త ఓప్రటియో పార్ములాతో సియోనాను వంటచేయడానికి ఒక అత్యుత్తమ ఎంపికగా ప్రారంభించిందన్నారు. మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇతర సన్ ఫ్లవర్ ఆయిల్స్‌లో వంటచేయడం ద్వారా ఆహారంలోకి చేరుకునే విటమిన్లలో పోలిస్తే, ఫీయోనా ప్రత్యేకమైన కాన్సెప్ట్ ద్వారా విటమిన్లు 50 శాతం ఆధికారికంగా మీ ఆహారానికి చేరుతాయని తెలిపారు. ఈ సంవత్సరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు మార్కెట్లలో పోషకమైన వంట నూనెను ప్రారంభించడంతో బ్రాండ్ తన పరిధిని మరింత విస్తరించిందని తెలిపారు. ఈ లాంచ్ గురించి మాట్లాడుతూ ప్రఖ్యాత తెలుగు నటి లావణ్య త్రిపాఠీ మాట్లాడుతూ 'ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ లాంటి దానిలో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి ఇంట్లో ఫియోనా ప్రధాన ఎంపికగా మారుతుందన్నారు.



## అధ్యాపకునికి పిహెచ్‌డి ప్రదానం

**ప్రజాశక్తి - మైలవరం :** స్థానిక లకిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీ రింగ్ కళాశాలలో ఆర్టిఫిషి యల్ ఇంటిలిజెంట్ అండ్ డేటా సైన్స్ విభాగంలో అధ్యాప కులుగా పనిచేస్తున్న చనుమోలు కిరణ్ కుమార్‌కు పిహెచ్‌డిని ప్రదానం చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విట్ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో డిటెక్షన్ అండ్ మిటిగేషన్ ఆఫ్ పొల్యూషన్ అటాక్స్ ఇన్ నెట్‌వర్క్ కోడింగ్ ఎనేబల్డ్ స్మాల్ సెల్ నెట్‌వర్క్ అనే అంశంపై చేసిన పరిశోధనకు ఈ పిహెచ్‌డిని ప్రదానం చేశారన్నారు. ఈ పరిశోధనలో డేటా కాలుష్యాన్ని ఎలా కనుగొనాలి, ఎలా నివారించాలో విశదీకరించారన్నారు. ఈ పరిశోధన డాక్టర్ నందకుమార్ రామచంద్రన్ అసోసియేట్ ప్రొఫెసర్ విట్ యూనివర్సిటీ వారి పరివేక్షణలో జరిగిందన్నారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్‌ను కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## వికలాంగుల సమస్యలపై సిఎంకు వినతి

**జగ్గయ్యపేట :** జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు నియోజకవర్గ వికలాంగుల అధ్యక్షులు వడ్డంపుడి ఉమామహేశ్వరరావు వినతిపత్రం అందజేశారు.

## జాతీయ స్థాయి హాకథాన్ 1.0 ప్రారంభం

**ప్రజాశక్తి, వన్‌టౌన్ :** పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో డేటా సైన్స్ విభాగం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి హాకథాన్ 1.0 శుక్రవారం ప్రారంభమైంది. ఈ హాకథాన్ మొదటి రోజున సుమారు 500 మంది విద్యార్థులు, నిపుణుల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది. కఠినమైన ఎంపిక ప్రక్రియ తర్వాత, ఈ స్ఫూర్తిదాయకమైన ఈవెంట్లో పాల్గొనడానికి అత్యుత్తమ 100 బందాలను ఎంపిక చేశారు. ఈ బందాలు క్రింది ప్రతిష్టాత్మక సంస్థల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, 'ఈ జాతీయ స్థాయి హాకథాన్ 1.0 అనేది ఒక సృజనాత్మకత ఆవిష్కరణల వేదికగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చిట్టా అమర్ సుధీర్, జాయింట్ సెక్రటరీ గ్రంథి పవన్ కుమార్, ట్రెజరర్ కాజా రాఘవయ్య, ప్రిన్సిపాల్ డా. పతాంజలి శాస్త్రి, డాక్టర్ అక్బర్ డేటా సైన్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్, నవ్య శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్ఐఆర్ఎఫ్ జాతీయ స్థాయి ర్యాంకింగ్‌లో

# కెఎల్ యూనివర్సిటీకి 22వ ర్యాంకు

**ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ :** దేశంలోని అత్యుత్తమ ప్రమాణాలు పాటించే విద్యా సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లు రెండూ జాతీయ స్థాయిలో 22వ ర్యాంకు సాధించాయని, ఈ అద్భుతమైన విజయం సాధించడం గర్వకారణమని కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ పార్థ సారధి వర్మ హర్షం వ్యక్తం చేశారు. నగరంలోని యూనివర్సిటీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ ర్యాంకింగ్స్ 2024లో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకుగానూ ఈ ర్యాంకును కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకటించిందని ఆయన చెప్పారు. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత విద్యా సంస్థలను కలిపి ప్రకటించిన ర్యాంకులలో 22వ ర్యాంక్‌ను దక్కించుకుందని అన్నారు. భారతదేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలలు, ఐఐటిలు, ఎన్ఐటిలు మొత్తం కలిపి 6,517 ఉన్నత విద్యా సంస్థలు పోటీ పడగా తమ వర్శిటీకి 22వ ర్యాంకు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. యూనివర్సిటీ ప్లేసెమెంట్స్ డీన్ డాక్టర్ ఎన్‌బివి.ప్రసాద్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీలో క్యాంపస్ ప్లేసెమెంట్స్ కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ఇటీవల జరిగిన క్యాంపస్ ప్లేసెమెంట్స్‌లో రూ.35 లక్షల వార్షిక ప్యాకేజీతో నలుగురు పే పాల్ కంపెనీకి నలుగురు విద్యార్థులు, రూ.20 లక్షల వార్షిక ప్యాకేజీతో మంది విద్యార్థులు జెపి మోర్గాన్ కంపెనీకి ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థ సారధి వర్మ, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# జోరుగా ఇసుక అక్రమ రవాణా

**ప్రజాశక్తి - నందిగామ :** నందిగామ నియోజకవర్గంలోని కీసర, మోగులూరు, చెవిటికల్లు ఇసుక స్టాక్ పాయింట్లు నుంచి అధికార పార్టీ నాయకులు నూతన పద్ధతిలో ఉచిత ఇసుకను తరలించి అమ్మిసొమ్ము చేసుకున్నట్లు సమాచారం. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది ఆధార్ కార్డులను సేకరించి వారి పేర్లు పై ఉచిత ఇసుకను బుకింగ్ చేసుకుని టిప్పర్లు ద్వారా ఆధార్ కార్డు అడ్రస్ కు కాకుండా ఇతర ప్రాంతాలకు తరలించి భారీగా సొమ్ము చేసుకున్నట్లు సమాచారం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్దిదారులు ఎవరైతే ఉచిత ఇసుకను బుకింగ్ చేసుకున్నారో వారికి లోడింగ్ అనంతరం ఇసుక వారికి చేరిందో లేదో పర్యవేక్షణ చేయవలసిన అవసరం సంబంధించి అధికారులకు ఉంది. అయితే ఈ నిబంధనను కనీసం అధికారులు పట్టించుకోకపోవడంతో ఉచిత ఇసుక అక్రమ రవాణాకు అధికార పార్టీ నాయకులు తెరలేపారు. దీనికి తోడు తూకం విషయంలో అధికార పార్టీ నాయకులు ఓరల్‌గా చెప్పిన వాహనాలకు పరిమితికి మించి లోడింగ్ చేయడం వల్ల అధికారులకు సైతం అమ్యామ్యాలు అందుతున్నాయనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శుక్రవారం కీసర, మోగులూరు స్టాక్ పాయింట్ ఇన్చార్జులను సస్పెండ్ చేయడం గమనార్హం. అంటే భారీ స్థాయిలో ఈ రెండు పాయింట్లు నుంచి ఇసుక అక్రమ తరలింపు జరిగినట్లు భావించ వచ్చు అని పలువురు చెబుతున్నారు. కీసర, మోగులూరు ఉచిత ఇసుక పాయింట్లు వద్ద అధిక లోడ్ చేసిన 21 వాహనాలను గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ఈ వాహనాలు ఎవరివి, ఈ వాహనాల్లో ఏ లబ్దిదారులు ఇసుకను బుకింగ్ చేసుకున్నారో అనే విషయాలు బహిరంగంగా తెలియాల్సి ఉంది.

**తిరువూరు :** తిరువూరు మండలం, చిట్టేల కట్టలేరు వాగులో నుండి అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. అనుమ తులు లేకుండా ఎమ్మెల్యే అనుచరులుగా చెప్పుకుంటున్న కొంతమంది ఐదు ట్రాక్టర్లతో వాగులో నుండి ఇసుకను తరలిస్తున్నారని తెలిసింది. అయితే తమకు తెలియకుండా మా ఊరు వాగులో ఇసుక తోలటానికి వీల్లేదని చిట్టేల సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు అడ్డుకున్నప్పటికి అక్రమార్కులు ఇసుక తరలిస్తూనే ఉన్నారని గ్రామస్తులు తెలిపారు. కృష్ణానది ఇసుక తాత్కా లికంగా నిలుపుదల కావడంతో ఇసుక లేక భావన నిర్మాణాలు నిలిచిపోయాయి. దీన్ని అడ్డుపెట్టుకుని స్థానిక వాగులో ఇసుక అమ్ముకుని సొమ్ము చేసుకోవాలని అక్రమార్కులు భావించి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనిపై తహశీల్దార్‌ను వివరణ అడగగా అనుమతి ఇవ్వలేదని చెప్పారు.



తిరువూరులో తరలిస్తున్న ఇసుక

# రాగోల్‌లో వ్యవసాయ యాంత్రీకరణ మేళా

**విజయవాడ :** శ్రీకాకుళం జిల్లా, రాగోల్లోని వ్యవసాయ పరిశోధనా కేంద్రం (ఎఆర్ఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం వ్యవసాయ యాంత్రీకరణ మేళా నిర్వహించారు. రైతులు, విశ్వవిద్యాలయ సిబ్బంది, స్థానిక నాయకులు సహా 2వేల మందికి పైగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా శ్రీకాకుళం ఎంఎల్ఎ గొండు శంకర్, నరసన్నపేట ఎంఎల్ఎ లగ్గు రామన మూర్తి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకరన్, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ (ఎఎన్‌జిఆర్ఎయు) వైస్ ఛాన్సలర్ శారద జయలక్ష్మి, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ జి.వి.సుబ్బారెడ్డి మేళాకు ప్రాతినిధ్యం వహించారు. ఈ మేళా వ్యవసాయ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు, రైతులకు యాంత్రీకరణ ద్వారా లభించే ప్రయోజనాలను వివరించేందుకు ఒక ముఖ్య వేదికగా నిలిచింది. ప్రదర్శనలో వ్యవసాయ డ్రోన్లు, దిప్పాలు, కోత యంత్రాలు, ఇతర ఆధునిక వ్యవసాయ పరికరాలను ప్రదర్శించారు. ఈ పరికరాలు రైతుల శ్రమను తగ్గించడంతో పాటు వ్యవసాయ ఉత్పాకతను గణనీయంగా పెంచే సామర్థ్యం కలిగి ఉన్నాయని వక్తలు అన్నారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ జి.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ కోరమాండల్ సంస్థ నిర్వహిస్తున్న డ్రోన్ సేవలను వివరించారు. 'డ్రోన్ దిదీలు' కార్యక్రమం ద్వారా మహిళా రైతులకు అందజేసిన డ్రోన్లతో వారు వ్యవసాయ పనులు మరింత సులభతరం చేసుకుంటున్నారని తెలిపారు. మేళాలో ప్రదర్శించిన ఆధునిక పరికరాలను రైతులు వినియోగించుకొని తమ వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచాలని ఆయన సూచించారు. వీటితో పాటు వివిధ ఎరువులు, వ్యవసాయ యంత్రాల కంపెనీలు కూడా తమ అత్యాధునిక ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు, వ్యవసాయ ఉత్పాదకతను, సుస్థిరతను పెంచడంలో కీలకపాత్ర వహించే సాధనాలను రైతులకు అందుబాటులో తీసుకొచ్చాయి. ఈ మేళాకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ వ్యవసాయ సంస్థల నుండి విశ్వవిద్యాలయ సిబ్బంది హాజరయ్యారు.



ఉత్పత్తులను ప్రదర్శిస్తున్న ప్రతినిధులు

## కెవిఆర్ కళాశాలలో స్పోర్ట్స్ డే

**ప్రజాశక్తి - నందిగామ :** నందిగామ కాకాని వెంకటరత్నం కళాశాల ఎన్‌సిసి విభాగం ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒలింపిక్స్‌లో మూడు గోల్డ్ మెడల్స్ సాధించి భారత ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మేజర్ ధ్యాన్ చంద్‌ను స్మరించుకున్నారు. ఎన్‌సిసి క్యాండిడేట్స్‌కు షాట్‌పుట్ డిస్కస్‌త్రో 100 మీటర్స్ రన్నింగ్ క్రీడలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పులగం రాయప్ప మాట్లాడుతూ మేజర్ ధ్యాన్‌చంద్ గొప్పతనాన్ని కొనియాడారు. ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ పులి రజనీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.3 లక్షల కోట్లు దాటిన ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్, తమ నిర్వహణలో ఆస్తులు రూ.3 లక్షల కోట్లను దాటే ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది అని సంస్థ రీజనల్ ఇంఛార్జి టి.రాజశేఖర్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం. ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31జూలై, 2024 నాటికి కంపెనీ (ఏ యూ ఏం) రూ. 3.14 లక్షల కోట్లు దాటిందని అన్నారు. ఇది మా ఉత్పత్తులకు కస్టమర్లు ఇచ్చే ప్రాధాన్యతను, వారి దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి తోడ్పాటు అందిస్తామనే తమపై ఉన్న నమ్మకాన్ని సూచిస్తుందని తెలిపారు. ఉత్పత్తులు, ప్రక్రియలను సులభతరం చేసే విధానం, నిర్వహణలో ఉన్న తమ ఆస్తుల పెరుగుదలకు దారితీసిన కారకాల్లో ఒకటిగా ఉందని అన్నారు.

## సోనీ ఇండియా అత్యాధునిక కెమెరా

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** సోనీ ఎలక్ట్రానిక్స్ నుండి జెడ్వీ–ఈ10 కెమెరా రెండో తరం జెడ్వీ–ఈ10 2ను సోనీ కంపెనీ విడుదల చేసిందని సోనీ షోరూం మేనేజర్ ఎస్.నాగరాజు తెలిపారు. ఎం.జి.రోడ్డులోని సోనీ షోరూంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. సోనీ జెడ్వీ కంటెంట్ క్రియేషన్ కెమెరా సిరీస్‌లో ప్రధానమైన ఏపీఎస్–సీ కెమెరా అన్నారు. ఇది ఏ స్థాయి కంటెంట్ సృష్టికర్తలకైనా సులభమైన, సౌకర్యవంతమైన, వైవిధ్యమైన సాధనాన్ని అందించడానికి రూపొందించబడిందని తెలిపారు. కొత్త జెడ్వి–ఈ102 క్రియేటివ్ లుక్స్, ప్రోడక్ట్ షోకేస్ సెట్టింగ్, బ్యాక్ గ్రౌండ్ డిఫోకస్ ఫంక్షన్, వారి–యాంగిల్ ఫ్లిప్ స్క్రీన్ వంటి క్రియేటర్లు ఇష్టపడే అన్ని ఫీచర్లున్నాయన్నారు. ఈ మోడల్‌కు కొన్ని అదనపు అప్డేట్లలో మెరుగైన ఆటో ఫోకస్, వీడియో క్యాప్చరింగ్ సామర్థ్యాలు ఉన్నాయని తెలిపారు. సినిమాటిక్ వ్లాగ్ సెట్టింగ్, కొత్త వర్టికల్ ఫార్మాట్ యూజర్ ఇంటర్ఫేస్, మెరుగైన స్టామినా కోసం అప్గ్రేడ్ చేసిన పెద్ద సామర్థ్య బ్యాటరీ సోనీ జెడ్ బ్యాటరీ, సులభమైన ప్రత్యక్ష ప్రసారం, డేటా బదిలీ కోసం మెరుగైన కనెక్టివిటీ వున్నాయని తెలిపారు. ఈ నూతన కెమెరా దాదాపు 377 గ్రాముల బరువుతో సులభంగా క్రియేటర్ల చేతికి సరిపోతుందని తెలిపారు.

## పంట నమోదు చేసుకోవాలి

**ప్రజాశక్తి - వత్సవాయి :** మండలంలో కౌలు రైతులు, రైతులు, పంట నమోదు కార్యక్రమాన్ని సెప్టెంబర్ 5వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు ఏయే పంట వేస్తున్నారు, ఆ గ్రామాల్లో ఆర్.బి.కె కేంద్రాల వద్ద నమోదు చేసుకోవాలని లేనిపక్షంలో ప్రభుత్వం నుంచి వచ్చే రైతులు నిలిచిపోతాయని తెలిపారు.